విలేకరులు కావలెను

ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే ఉదయం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
సంపుటి : 11 సంచిక : 303 వెల: 3/-


## కేశవరావు అధ్యక్షతన ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

హైదరాబాద్,సెప్టెంబర్ 1మెట్రో ఉదయం)

తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీ-ని ఏర్పాటు- చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ-.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.



# స్థానికతపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- 9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు
- సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్1 :** (మెట్రో ఉదయం) స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి

➤ మిగతా 2వ పేజిలో..

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

- ఎగువన వర్షాలతో భారీగా వరదలు..
- అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష ..
- అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్1 :** (మెట్రో ఉదయం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే

➤ మిగతా 2వ పేజిలో..

# తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

- ఆత్మప్రబోధానుసారం ఓటేయండి
- చంద్రబాబు, జగన్, పవన్‌లకు సిఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్1 :** (మెట్రో ఉదయం) ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడైనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం

➤ మిగతా 2వ పేజిలో..

# మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

- కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

# ఆఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

- విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత
- మరో 1500 మంది వరకు క్షతగాత్రులు



**కాబూల్ ,సెప్టెంబర్1 :**(మెట్రో ఉదయం) అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్ఘానిస్థాన్

➤ మిగతా 2వ పేజిలో..

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

- మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు
- మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ
- కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్, సెప్టెంబర్ :** (మెట్రో ఉదయం) మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య

➤ మిగతా 2వ పేజిలో..

# బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

- గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు
- బిసి బిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్1 :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్

➤ మిగతా 2వ పేజిలో..

# సిబిఐ విచారణకు భయపడేది లేదు

- రాహుల్ వద్దన్న సిబిఐ రేవంత్‌కు ముద్దు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు
- మీడియా తో రేవంత్‌పై మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబర్1 ::**(మెట్రో ఉదయం) కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికను ఆదివారం ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ, విపక్షాల మధ్య

➤ మిగతా 2వ పేజిలో..

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

- హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధారి హరీష్ రావు
- ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, సెప్టెంబర్1 ::**(మెట్రో ఉదయం) తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న

➤ మిగతా 2వ పేజిలో..



## సిబిఐ విచారణకు భయపడేది లేదు

**మొదటిపేజీ తరువాయి..** మాటల యుద్ధం జరిగింది. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈ కేసును సిబిఐకి అప్పగిస్తామని అన్నారు. అయితే ఈ విషయంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ మండిపడ్డారు . 'ఎక్స్' వేదికగా ఆయన సిఎం రవంత్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై సెటర్లు వేశారు. తెలంగాణలో కరెన్సీ మేనేజర్(సిఎం) కాళేశ్వరం కేసును సిబిఐకి అప్పగిస్తారట.గతంలో రాహుల్ గాంధీ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలను అంతం చేసే సెల్స్ అని అన్నారు. మిస్టర్ గాంధీ మీకు తెలుసా.. మీ సిఎం ఏం చేస్తున్నారో..? ఇలా ఎంత బెదిరించినా.. భయపడేది లేదని.. రాజకీయంగా, న్యాయపరంగా పోరాటం చేస్తాం. ప్రజలపై, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.దీంతో పాటు గతంలో రాహుల్ చేసిన పోస్ట్‌కి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఆయన జత చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ సాకుతో చంద్రబాబు, మోదీలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆరోపించారు. సీబీఐ విచారణ పేరుతో కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ మీదనే దాడి జరగడం లేదన్న కేటీఆర్.. తెలంగాణ వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుతంత్రాలకు ఆ ముగ్గురు తెరతీశారని మీడియా వద్ద విమర్శించారు. తెలంగాణ గొంతుకగా ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్‌లను లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు-కునేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. మోదీ, చంద్రబాబు ఎజెండా మేరకు బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని, ఇక్కడి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమేనని అన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ-సంస్థలను మోదీ జేబు సంస్థలుగా విమర్శించిన రేవంత్.. 48 గంటల్లోనే ఎందుకు మాట మార్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అంతా కేంద్ర దర్యాప్తు సంస్థలను అధికార బీజేపీ దుర్వినియోగం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం మోదీ ప్రాపకం కోసం వాటిని ఉపయోగించుకుంటు-న్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి చేదుగా అనిపించిన సీబీఐ, రేవంత్‌కు మాత్రం ముద్దొస్తుందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని సీబీఐకి అప్పగించాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కోరగానే సీబీఐకి అప్పజెప్పడం ఆ రెండు పార్టీల అక్రమ బంధానికి సాక్ష్యం అని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, బంగారు తెలంగాణ నిర్మాతగా చరిత్ర సృష్టించిన కేసీఆర్ మీద విష ప్రచారం చేయాలన్న దుర్మార్గ, రాక్షస ఆలోచనతో రేవంత్ ఉన్నాడని కేటీ-ఆర్ విరుచుకుపడ్డారు. గతంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కుప్పకూలినా, సుంకిశాలలో సైడ్ వాల్ కూలినా, వట్టెం పంప్ హౌజ్ కూలిపోయినా, పెద్దవాగు రెండుసార్లు కొట్టుకుపోయినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని కేటీ-ఆర్ గుర్తుచేశారు. అప్పుడు రాని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ-మేడిగడ్డ రెండు పిల్లర్లు కుంగితే మాత్రం ఆగమేఘాల మీద వచ్చి తలాతోకలోని రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మీద ఈగ కూడా వాలకుండా ప్రధాని మోదీ కాపాడుతున్న సంగతిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. పద్నాలుగేళ్లు ఉద్యమంలో, పదేళ్లు ప్రగతి ప్రస్థానంలో, రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతుకగా నిలుస్తున్న కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని అణచివేసే కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందన్నారు. సీబీఐకే కాదు, ఏ ఏజెన్సీకి కాళేశ్వరం విచారణ అప్పచెప్పినా బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న ఈ కుట్రలను ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు. న్యాయస్థానాలపైన తమకు సంపూర్ణ నమ్మకం ఉందన్న కేటీఆర్.. అక్కడ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. బెదిరింపులు, కేసులు తమకు కొత్త కాదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాల-కై-నా, ఎలాంటి త్యాగాల-కై-నా సిద్ధమేనని స్పష్టంచేశారు

## కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

**మొదటిపేజీ తరువాయి..** సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి మీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు. .

# మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం

**మొదటిపేజీ తరువాయి..** కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు-చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎస్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిధిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## స్థానికత పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**మొదటిపేజీ తరువాయి..** వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదువితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**మొదటిపేజీ తరువాయి..** పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు. ?కార్యక్రమంలో క్రీడలు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు- సాయికుమార్, ఊ÷ూ సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం

**కంటెయినర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

**ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం**

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్1 :** మహబూబ్‌నగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున అడ్డాకుల మండలం కాటావరం స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కంటెయినర్ లారీని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా.. ఐదుగురికి తీవ్రగాయాలయ్యాయి. బస్సు హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులను అఫ్రన్ ఉన్నిసా (70), హసన్ (35), ఎల్లమ్మ (45)గా గుర్తించారు. క్షతగాత్రులను 108 వాహనంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 31 మంది ప్రయాణికులు ఉన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**మొదటిపేజీ తరువాయి..** ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి

**మొదటిపేజీ తరువాయి..** వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటె-య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల,పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు- పలువురు ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదలైందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ- చేస్తుందని విమర్శించారు. పీవీ, జైపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారని చెప్పారు. చంద్రబాబు,కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాలన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగ, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

## ఆఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**మొదటిపేజీ తరువాయి..** వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక


# మోడీ కానుకగా సైకిల్ పంపిణి

- ఎల్కతుర్తి మండలంలో పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేత
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సూచన మేరకు ఘనంగా సైకిల్ పంపిణీ



**హుస్నాబాద్ ఎల్కతుర్తి:01 సెప్టెంబర్2025 మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిధి హుస్నాబాద్ )**
హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు సులభంగా పాఠశాలకు వెళ్లేందుకు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని బండి సంజయ్ చేపట్టారు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని 20,000 మంది పదవతరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేయనున్న ప్రణాళికలో భాగంగా ఎల్కతుర్తి మండల విద్యార్థులు ఈరోజు లబ్ధి పొందారు చదువులో ఎవరూ ఆగిపోకూడదు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. పార్కింగ్ ఎందుకు ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఎవరు కూడా చదువులో ఆగిపోకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఈ సైకిళ్ల పంపిణీ చేపట్టాం అని పేద కుటుంబాల విద్యార్థులు ప్రయాణ సౌకర్యం పొందుతారు మంచి విద్య నేర్చుకుని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారుసైకిల్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల ఎంపీడీవో విజయ్ కుమార్. ఎల్కతుర్తి మండల ఎంఈఓ చదువుల సత్యనారాయణ . జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్ దుర్గ భవాని. ప్రైమరీ తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ . స్కూల్ ఛైర్మెన్ ఆమేనా. గోపాల్ పూర్ పాఠశాల ప్రిన్సిపల్. పాల్గున్నారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షులు మంత్రి శ్రీకాంత్ యాదవ్. హనుమకొండ జిల్లా కౌన్సిల్ నెంబర్ కుడతాడి




చిరంజీవి. సీనియర్ నాయకులు జనగానికిష్టయ్య. పెరుగు మధు. మధుకర్ రావు. దేవేందర్ రెడ్డి. అల్లి కుమార్. నాంపల్లి అశోక్. శ్యామల సురేష్ రెడ్డి. ముప్పు రమేష్. కొడం రమేష్. ఉడత సూర్యనారాయణ. బూర్గుల రామారావు. విద్యాసాగర్. రమణాచారి. సాంబ శివారెడ్డి. నాంపల్లి అశోక్. అంబాల ప్రతాప్. పూలు కోటేశ్వర్. పోలు శివసేన వేల్పుల శ్రీనివాస్ ఠాకూర్. సామ్సంగ్. అంబిర్ శ్రీనివాస్. కామెడీ లచ్చిరెడ్డి. ఎడ్ల చిలుకూరి రమేష్. మంత్రి తిరుపతి యాదవ్. కరట్లపల్లి సతీష్. విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# సూరారం డివిజన్‌లో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి..

**సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్..**



**ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**
భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని మెట్రో వాటర్ వర్క్స్ జిఎం మాధవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్,సూరారం డివిజన్ కార్యదర్శి పసుల అంజయ్య మాట్లాడుతూ సూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ న్యూ షాపూర్ నగర్ కళావతి నగర్ వివిధ బస్తీలలో పాతిక సంవత్సరాల క్రితం చేసినటువంటి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా తయారై బస్తీలలో రోడ్లమీద మురుగునీరు వరదల ప్రవహిస్తుందని పాతిక సంవత్సరాల క్రితం ఉన్న జనాభా ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని దానికి ఇప్పుడు నాలుగు రెట్లు జనాభా పెరిగి పెద్దపెద్ద అపార్ట్మెంట్లు బిల్డింగులు అయిపోయి భూగర్భ డ్రైనేజీ లైన్లు నిండిపోయి మ్యానువల్స్ నుంచి బయటికి మురుగునీరు వస్తుందని గతంలో కూడా సంబంధిత అధికారులకు సిపిఎం పార్టీ నుండి వినతిపత్రం అందజేయడం జరిగిందని,అప్పటి వరకే టెంపరెవరిగా డ్రైనేజీ లైన్లు మ్యానువల్స్ క్లీన్ చేసి వెళుతున్నారని మళ్లీ వారం తర్వాత ఉన్నటువంటి సమస్య పునరావృతం అవుతుందని దీనివలన బస్తీ ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రోగాల బారిన పడుతున్నారని అన్నారు వెంటనే సూరారం డివిజన్లో ఉన్న అన్ని బస్తీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సమస్యను పరిష్కారం చేయగలరని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వస్తీ ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల ఆఫీసులను ముట్టడిస్తామని అన్నారు. మధు, సత్యనారాయణ, నాగరాజు, సాయికుమార్ పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ లో విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్,సాంబశివ నగర్,సాంస్కృతి ఎంక్లేవ్,సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్, బాచుపల్లిలోని సాయి అనురాగ్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గణపతి మండపల వద్దకు వెళ్లి ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విఘ్నేశ్వరుడి సన్నిహిదిలో ఏర్పాటు చేసిన అన్నదానం,రక్తదానం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గం ప్రజలు, భక్తులు, యువకులు గణపతి మండపం చుట్టుప్రక్కల జాగ్రత్తగా ఉంటూ ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు అందించాలని కోరారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గణపతి మండపం అసోసియేషన్ సభ్యులు, యూత్ సభ్యులు,నాయకులు,కార్యకర్తలు,భక్తులు,స్థానికులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ డైరెక్టర్లను సన్మానించిన డాక్టర్ మధుకర్ గౌడ్ పెండ్యాల తిరుపతి



**హుస్నాబాద్ ఎల్కతుర్తి :(01 సెప్టెంబర్ 2025 మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిధి హుస్నాబాద్)**
హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుక్కినే సంతాజి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిశాల రాజయ్య గౌడ్. ఎల్కతుర్తి భీమదేవరపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా సోమవారం రోజు వారిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి డాక్టర్ మధుకర్ గౌడ్ మరియు పెండ్యాల తిరుపతి ఇరువురు సంతాజి. రాజయ్య గౌడ్ ని శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కష్టపడ్డ వారికి పార్టీ గుర్తిస్తున్నారు కష్టకాలంలో పార్టీని నిలబెట్టిన నాయకులకు గుర్తింపు తప్పకుండా వస్తుందని అన్నారు ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం కృషి చేయాలని అన్నారు ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కు డైరెక్టర్లకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి డాక్టర్ మధుకర్ గౌడ్. కిసాన్ సెల్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి. గ్రామశాఖ ఉపాధ్యక్షులు పొగుల ఐజక్. రిపోర్టర్ ఫోటోగ్రాఫర్ కందుకూరి మహేష్. గొడిశాల అర్జున్ గౌడ్. వినయ్ గౌడ్. శ్రావణ్ రెడ్డి. వెంకట్ రమణ. ప్రదీప్ గౌడ్. తదితరులు అభినందనలు తెలియజేశారు.



## భూదేవి హిల్స్‌లో రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్..



**ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో దాదాపు 65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్ గా ఎన్నికైన నాటినుండి జగద్గిరిగుట్ట డివిజన్లో అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,తాగునీటి సదుపాయం తదితర మౌలిక వసతులు కల్పనలో రాజీ పడకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. పొట్లూరి బాలకృష్ణ,డివిజన్ అధ్యక్షులు గణేష్,మల్లేష్ గౌడ్,విట్టల్ ముదిరాజ్, మల్లాచారి, కె.వి.రాజు, మంజుల,సోమయ్య,సాయిలు యాదవ్,హనుమంతు,త్రివేణి,బస్తివాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బట్రాజు సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యక్రమానికి శ్రీకారం

- డాక్టర్ సలహాలు - సూచనలు..

**ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్)**
తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాలలో ఉన్న భట్రాజు లకు ఏమైనా ఆనారోగ్య సమస్యలు ఉంటే,సూచనలు,సలహాలు అవసరమైతే మన క్వాలిఫైడ్ డాక్టర్స్ లతో గూగుల్ మీట్ లో ఇప్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమున్న వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు మీ పేరు,ఫోన్ నెంబరు,ఆనారోగ్య సమస్య,వాటికి సంబంధించిన రిపోర్ట్స్ ఏవైన ఉంటే సెప్టెంబర్ నెల 5వ తేది వరకు వాట్సాప్ ద్వారా తెలపాలన్నారు. దీనిపై సంభందిత వైద్యునిచే ఆదివారం 7వ తేదీన ఉ 9-30 గంటల నుండి గూగుల్ మీట్ ద్వారా ఏర్పాటు చేసి మీకు సలహాలు,సూచనలు ఇవ్వనున్నట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు. వివరాలకు 93988 15410 ఫోన్ నెంబర్ ను సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల కండువాలతో నిరసన



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 1, (మెట్రో ఉదయం ప్రతినిధి) :-**
కాళేశ్వరం ప్రాజెక్ట్ పైనా, అపర భగీరథుడు కేసీఆర్ గారిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నర్సింహ్మ ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి మండల కేంద్రంలో నిరసన తెలిసిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేవలం కాళేశ్వరం కమీషన్ల పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తుందని, కాళేశ్వరంపై తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ గారిని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## షాపూర్‌నగర్‌లో ఇఎచ్ టైల్స్, శానిటరీ,బాతింగ్ సొల్యూషన్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్..



**ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై ఇఎచ్ టైల్స్,శానిటరీ,బాతింగ్ సొల్యూషన్స్ ను ప్రారంభించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఇఎచ్ యాజమాన్యన్ని అభినంధించి శాలువాతో సత్కరించారు. నియోజకవర్గంలోని యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాన్ని ఎంచుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాజమని ఏనాముల్ హాకీ, అబ్దుల్ రాజాక్,యండి తౌసిఫ్,యండి షాకీర్,యండి జహంగీర్, షానవాజ్, నాయీముల్లా,రహీముల్లా,యండి షార్ఫుద్దీన్,రజాఉల్లా గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ విగ్నేశ్వర స్వామి వద్ద ఘనంగా మహా అన్న దానం..

- భక్త జన సందోహంతో కిక్కిరిసిపోయిన గుడివాడ చౌరస్తా...



**ఉదయం ప్రతినిధి- పాలకుర్తి:**
పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో గత కొద్ది సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో మేళ తాళాలతో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య వివిధ రకాల పూజలతో అలంకరణలతో అతి మహిమాన్వితమైన మహిమగల కొలువై ఉన్నటువంటి గుడివాడ విగ్నేశ్వర స్వామి నూతన మండపం వద్ద దాతల సహాయ సహకారాలతో గుడివాడ విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. భక్తుల రాకతో సందడిగా మారి మహా ప్రసాదం అంటూ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పుర ప్రముఖులు అధికారులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం నీళ్లతో తెలంగాణ తల్లి పాదాలు కడిగిన ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు

- హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం



**హుస్నాబాద్ ఎల్కతుర్తి :01 సెప్టెంబర్ మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిధి హుస్నాబాద్)**
హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో కాలేశ్వరం నీటితో తెలంగాణ తల్లి విగ్రహం కడిగారు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుపై పొంతన లేని మాటలు మాట్లాడుతూ అపహాస్యం చేస్తుందని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ గారు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మించారు రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయించాల్సింది పోయి ఆ నీటిని ఎలా వాడుకోవాలనే అవగాహన లేకుండా ఇన్ని రోజులు నీటితో ప్రాజెక్టులు నింపకుండా సముద్రంలో వృధాగా వదిలేశారు అసమర్థత ప్రభుత్వానికి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పైన అవగాహన రహిత మాటలు మాట్లాడకూడదని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి జిలుగుల గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ కుమార్ సీనియర్ నాయకులు దుగ్యానికి సమ్మయ్య చెవుల కొమురయ్య వేముల శ్రీనివాస్ వేముల సమ్మయ్య బోయినపల్లి దేవేందర్రావు బాబురావు పెద్ది తిరుపతిరెడ్డి రవి యాదవ్ కుక్కల చంద్రయ్య రాజయ్య తవటం తిరుపతి తంగేళ్ల శ్రీనివాస్ బండి రమేష్ గూటం సమ్మి రెడ్డి ఘనబోయిన రాజు కుక్కల రాజు దొంతి కృష్ణ రెడ్డి శ్రీపతి సంపత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీసులు

- ప్రభుత్వం ఆశా వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి




**హుస్నాబాద్ ఎల్కతుర్తి : (01 సెప్టెంబర్2025 మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిధి హుస్నాబాద్ )**
హుస్నాబాద్ నియోజకవర్గం హనంకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి పి హెచ్సి హాస్పిటల్లో పనిచేస్తున్న ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీసులు. ఆశా వర్కర్ అధ్యక్షురాలు మాట్లాడుతూ ఆశ వర్కర్ల డిమాండ్లను నెరవేర్చుతాన్న కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలు అవుతున్న ఎలాంటి హామీ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వము మాతో ఎట్టి చాకిరి చేసుకుంటుందని ఆశ వర్కర్ అధ్యక్షురాలు బి సునీత అన్నారు సోమవారము హైదరాబాదులో ధర్నా ఉన్నందున వెళ్తున్న సమయంలో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు అని అన్నారు ప్రభుత్వం వెంటనే మా న్యాయమైన డిమాండ్ నెరవేర్చకపోతే మున్ముందు ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు . జె శ్రీలత .జె రమ. జె రాధిక . ఎస్ నర్మద కే నీరజ .జి శారద .ఎం స్వరూపు పాల్గొన్నారు



## అబద్ధపు ప్రచారాలపై కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి**



రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో కాళేశ్వరంపైన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి తెలిపారు. ములుగు మండల కేంద్రంలో 163 జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులతో కలిసి దిష్టిబొమ్మ దగ్ధం తో పాటు ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కెసిఆర్ సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్ర అత్యున్నత చట్టం సభ ఆయన తెలంగాణ అసెంబ్లీలోని నాలుకోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచడని ఆమె తెలిపారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జిల్లాలను రాసి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు అయ్యాయని అన్నారు. నిన్న అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప ఇంకోటి కాదు అని అన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తంగా తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్య భావిస్తున్నామని అన్నారు, ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణను శాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలు తెరతీశారని తెలిపారు. పాత బాస్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నమ్మి ఓటేసిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ బలి చేసేందుకు సిద్ధమైనరని అన్నారు. తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టును బలి చేసేందుకు బాబు తెరపైకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడిందని తెలిపారు. ఒకవైపు బనకచర్ల ముప్పుతో పాటు ఇచ్చంపల్లి ని తెరపైకి తెచ్చి మొత్తంగా మేడిగడ్డను ముంచే కూతంత్రం చేస్తున్నారు. తెలంగాణ రైతుకు మరణ శాసనం రాయాలన్నది ముగ్గురు కలిసి ఆడుతున్న పన్నాగమని ఆమె అన్నారు. కాళేశ్వరం కమిషన్ నుంచి సిబిఐ విచారణ దాకా ప్రతి దాని వెనక మోడీ చంద్రబాబు రేవంత్ ఈ ముగ్గురు హస్తం ఉందని ఆమె తెలిపారు. ప్రియాంక గాంధీ సిబిఐ ఈడీలను ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వారిని వేదించడానికి మోడీకి వాడుకుంటున్నారని నిలదీయలేదా.. అప్పుడు సిబిఐ తప్పు అయినప్పుడు ఇప్పుడు ఒప్పు ఎలా అవుతుందని ఆమె తెలిపారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని కోర్టులో నిలబడి గోష్ నివేదిక ఆసరా గా చూపెట్టి బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తే పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ ప్రజలు ఊరుకోరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు

**వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు: బిఆర్ఎస్ నాయకులు..**



**ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):**
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరధుడు,తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ పై అవినీతి రంగు పులుముతూ పీసీ ఘోష్ నివేదికపై సి.బి.ఐ కు కేసును అప్పజెప్పడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ల సూచనల మేరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీడు బారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ వంటి పథకాలతో సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏళ్లకేళ్ళుగా పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు,తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్,అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి. కాళేశ్వరంపై నివేదిక ఇచ్చిన పీసి ఘోష్ కమీషన్ అది పీసీ ఘోష్ కమిషన్ కాదని కాంగ్రెస్ పార్టీ కమిషన్ మాత్రమేనన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్,బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు,నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని,ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ పేరుతో



కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని, రాబోయే రోజుల్లో ఆ పార్టీలకు ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. స్థానిక కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు చరిత్రాత్మకం

- సీఎం రేవంత్ రెడ్డి... ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం....
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గీరగాని కుమారస్వామి గౌడ్



**ఉదయం ప్రతినిధి -పాలకుర్తి:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చరిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గీరగాని కుమారస్వామి గౌడ్, చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లుల ఆమోదానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి,మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు,బిల్లుకు మద్దతు తెలిపినా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. జనాభా వాటా ప్రకారం %దీజ% లకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆశయాలన నెరవేర్చే క్రమంలో మంచి పరిణామం జరిగిందని,తెలంగాణ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా బీసీలకు రిజర్వేషన్లు అమలయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాలను పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం అణగదొక్కారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య,కారు పోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు వీరమనేని యాకాంత రావు, జలగం కుమార్, కమ్మగాని నాగన్న, ఆదినారాయణ, ఐలేష్ యాదవ్,లావుడియా భాస్కర్ నాయక్ గాదపాక ఎల్లయ్య, బత్తిని సురేష్, పెనుగొండ రమేష్, ఎండి సలీం, గిల్ల కత్తుల సుధాకర్,సోమ శ్రీకాంత్, గడ్డం బాబు, నారగాని ఎల్లయ్య,మంగ శోభన్ బాబు, నిరటి చంద్రయ్య,వాసూరి శ్రీనివాస్,కమ్మగాని యాకయ్య, బానోతు రవీందర్,లావుడియా సోమన్న, కూనూరు కృష్ణమూర్తి,బత్తిని అశోక్, మజ్జిగ శ్రీశైలం,మజ్జిగ కొమురయ్య, లావుడియా శ్రీను, పోగు ఆంజనేయులు వివిధ గ్రామ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లభాపూర్ ముదిరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

- ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్.
- అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**హుస్నాబాద్ ఎల్కతుర్తి : (01 సెప్టెంబర్2025 మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిధి హుస్నాబాద్ )**
హుస్నాబాద్ నియోజక వర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో ముదిరాజ్ యూత్ అసోసియేషన్ తరపున గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్కతుర్తి ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరు గౌతం పాల్గొని విగ్నేశ్వర స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అన్నదానం కార్యక్రమంలో పాల్గొనీ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరిని ఏకం చేయడానికి హిందూ ధర్మాన్ని ప్రజలందరికీ తెలియజేయడానికి ఒక వేదికగా ఉపయోగ పడుతుందని ప్రజలందరూ కూడా భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించి మొక్కులు చెల్లించుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నామని అలాగే ప్రతి సంవత్సరం ఇలాగే గణపతి ఉత్సవాలను నిర్వహించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ పెద్ద మనుషులు కాంగ్రెస్ కమిటీ సభ్యులు పలు గ్రామ రాజకీయ నాయకులు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ నెంబర్లు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొని అన్నప్రసాధాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బన్సీలాల్ పేట్‌లో ఘనంగా హిందూ ఐక్యతా సమ్మేళనం

- **హైందవ ధర్మం ఎంతో గొప్పది సూర్యనారాయణమూర్తి**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రోఉదయం)
ఆదివారం చాచానెహ్రూనగర్ లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద హిందూ ఐక్యతా సమ్మేళనం విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య వక్తలుగా సాహిత్య పరిషత్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి మావుడూరు సూర్యనారాయణమూర్తి, హిందూ వాహిని భాగ్యనగర ఇన్ ఛార్జీ ఎర్కాలా వాసు గౌడ్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... హిందుత్వం అంటే ఒక మతం కాదని ఇది ఒక సనాతన జీవన విధానం అని అన్నారు. ప్రతి హిందువు తన ధర్మాన్ని కాపాడుకోవాలని, కుటుంబంతో సహా తప్పనిసరిగా ఆలయాలకు వెళ్లి ఆధ్యాత్మిక సేవలో పాల్గొనాలని అన్నారు. యువత విదేశీ సంస్కృతికి బానిసలు కావద్దని, ఎంతో గొప్పదైన హైందవ సంస్కృతి






గురించి తెలుసుకొని మన మూలాలను మర్చిపోకుండా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి మనం ఒకే ధర్మానికి చెందిన వారసులమని గుర్తించుకోవాలని, ఐక్యతనే హిందువుల బలం అని అన్నారు. హిందువులు జరుపుకునే ప్రతి పండుగలో కూడా ఒక సందేశం ఉంటుందని, అధర్మం పై ధర్మం విజయం సాధించడం గురించి మన ఇంట్లో పిల్లలకు, మహిళలకు, యువతకు బోధించాలని అన్నారు. సమాజంలో జాతి, వర్గాల భేదాలు ఉన్నప్పటికీ వాటిని కూలదోసి మనమందరం ముందు హిందువులమనే భావన పెంచుకోవాలని, అందరినీ సమానంగా గౌరవించాలని, అందరికీ సమాన హక్కులు ఉంటాయని తెలుసుకోవాలి అన్నారు. బన్సీలాల్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బంధం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రూపేష్, శ్రీకాంత్, మధు, శ్రీనాథ్, సంతోష్, గణేష్, శివ, మహేష్, హరీష్, సాయి, రవి, బిజెపి నాయకులు వై శ్రీనివాస్, వై. సురేష్ కుమార్, కేఎం కృష్ణ, ఎస్ రాజు, సత్యనారాయణ గౌడ్, మహేష్, లక్ష్మణ్, రఘురాం, పరమేష్, భాస్కర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

మెట్రో ఉదయం నిర్మల్ జిల్లా ప్రతినిధి

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపిఎస**



జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వేణువేంటనే పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్.**

మెట్రో ఉదయం నిర్మల్ జిల్లా ప్రతినిధి
జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని క ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ప్రజావాణి కార్యక్రమము లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# రోడ్ వేశారు డ్రైనేజ్ మరిచారు

**•నీటిని ఎత్తిపోస్తున్న బండి వెంకట్రావు.**

చింతకాని:-సెప్టెంబర్ 1 మెట్రోఉదయం
చింతకాని మండల పరిధిలోని జగన్నాథపురం నుండి నామవరం అడ్డ రోడ్ వరకు నూతన రోడ్ ని నిర్మించారు.గత పది రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడం తో వరద నీటి సమస్య ఎక్కువ అయింది.ఈ ప్రధాన రహదారి వెంట సరైన డ్రైనేజ్ లేకపోవడం వలన జగన్నాథపురం గ్రామంలో బండి వెంకట్ రావు నివాసం పూర్తిగా నీటి తో నిండి పోయింది.వర్షపు నీరు ఎటు వెళ్ళలేని పరిస్థితి నెలకొండం తో చేసిది ఏమీ లేక బండి వెంకట్రావు ట్రాక్టర్ కు మోటారు ని అమర్చి ఇంటిలో నుండి నీటి ని బయటకు పంపే ప్రయత్నం చేశాడు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని పలు మండపాలను సందర్శించుకున్న కొలుకుల జగన్



ఉదయ ప్రతినిధి (కుత్బుల్లాపూర్):
గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ సి బ్లాక్,మగ్దుం నగర్ అశోక చక్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ ని మండపాలను సందర్శించుకుని విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు.నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్న వివిధ మండపాల నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ సి బ్లాక్ నాయకులు,గణేష్ నిర్వహణ కమిటీ సభ్యులు,అశోక చక్ర వికలాంగుల సంఘం నాయకులు ఏసుబాబు,యాదగిరి,మదర్ తెరిసా ఫౌండేషన్ సభ్యులు శ్రావణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,రమ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలి

- **ములుగు జిల్లా శాఖ డిమాండ్**



ములుగు జిల్లా ప్రతినిధి, ఉదయం, సెప్టెంబర్ 01:
ప్రజా ప్రతినిధుల మాదిరిగానే ఉపాధ్యాయ, ఉద్యోగులకు కూడా పెన్షన్ అమలు చేయాలి. ఎమ్మెల్యే ఎంపీలకు ఎన్నిసార్లు ఎన్నికైతే అన్ని పెన్షన్లు ఉన్నప్పుడు 35 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఎందుకు పెన్షన్ ఇవ్వకూడదు? దానికి అనుగుణంగా చట్టాల రూపకల్పన జరగాలి. నూతన పెన్షన్ రద్దు పైన నిరసన వ్యక్తం చేస్తూ ఈ రోజు చల్వాయి పాఠశాలలో బోజన విరామ సమయంలో రద్దు చేస్తూ అమలు చేయాలని కోరుతూ నల్లబ్యాడ్జి లతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్2004 తరువాత నియమించబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులందరిపై అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ) పూర్తిగా ఉద్యోగులకు అన్యాయం చేస్తోంది. భవిష్యత్ లో పెన్షన్ హక్కులు లేకుండా రిటైర్ కావాల్సిన పరిస్థితి మాకొస్తోంది. ఇది జీవన భద్రతను కోల్పోయేలా చేస్తుంది. అందుకే పాత పెన్షన్ పద్ధతి ) ను తక్షణమే అమలు చేయాలని మేము ప్రభుత్వాన్ని గట్టిగా కోరుతున్నాం" అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ జీతం నుంచి తమ పెన్షన్ కోసం 10% వంతు కోత చేసుకుంటూ ఉంటున్న వారికి అందుకు తగిన ప్రయోజనాలు లేవు. షేర్ల మార్కెట్ ఆధారంగా వచ్చే రాబడులు భవిష్యత్ లో రిటైర్మెంట్ అనంతరం భద్రత కలిగించే స్థాయిలో లేవు. ఇది పూర్తిగా అనిశ్చిత పరిస్థితిని కలిగిస్తోంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు భవిష్యత్తు భద్రత కోసం రద్దు తప్ప మరే మార్గం లేదు" అన్నారు.కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామ్ సుందర్ రెడ్డి,ఉపాధ్యాయులు రవీందర్,సుమన్, స్రవంత్,సులోచన, రజిత , పావని, లక్ష్మి, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెసర,పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **బీ ఆర్ స్ జిల్లా నాయకులు మంకెన రమేష్ డిమాండ్.**



చింతకాని, సెప్టెంబర్ 1 మెట్రో ఉదయం
:-చింతకాని మండల పరిధిలో గత పది రోజుల నుండి ఎడ తెరపీ లేకుండా కురుస్తున్న భారీవర్షాలకి మండల వ్యాప్తంగా ప్రధానంగా పెసర,పత్తి పంటలు నీట మునిగి పెద్ద మొత్తంలో రైతులు నష్ట పోయారు అని వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెసర పంట కోత దశకు వచ్చిన నాటి నుండి అతి భారీ వర్షాల వలన పంట పైనే మొక్కలు వచ్చి పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగింది అని,పత్తి పంట భారీ పెట్టుబడి పెట్టి సాగు చేస్తే భారీ వర్షాలకి పత్తి పంట నీట మునిగి,ఊటలు తీస్తూ పత్తి పంటకు నష్టం జరిగినట్లు మంకెన రమేష్ తెలిపారు.పెసర పంటని మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చెయ్యాలని,నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పెసర కి 30,000/-రూ,పత్తి పంటకు 75,000/-రూ.ఎకరాకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# మల్లయ్యనగర్ గణనాదుని సన్నిధిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



మేడిపల్లి సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం)
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్,మల్లయ్యనగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్య మండపం వద్ద చిన్నారుల భరత నాట్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు తోట కూర రవీందర్ పాల్గొన్నారు.అథితులను కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల భక్తులు సకుటుంబ సపరివారంగా అధిక సంఖ్యలో హాజరయ్యారు.చిన్నారుల ఆట పాటలతో మల్లయ్య నగర్ గణేష్ మండపం భక్తి గీతాలతో మారు మ్రోగింది.ఈ సందర్భంగా అతిథులు చిన్నారులకు భహుమతులు ప్రధానం చేశారు.

# పాత పెన్షన్ స్కీం అమలు చేయాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
నో కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ (ఎన్.సి.పి.ఎస్) రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓ.పి.ఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ.జీ.ఈ జే.ఏ.సీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీజీఈ జేఏసీ నాయకుడు యూనియన్ కోఆర్డినేటర్ జి.వి.కృష్ణారావు హాజరయ్యారు. ఆర్‌టీసీ కళ్యాణం ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశంలో ఎయిడెడ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్, అనిల్, సాయికుమార్, విజయ్‌కుమార్, శోభా, లావణ్య, పద్మ, కె.కాళు, అభిషేక్, శ్రీనివాస్, గౌరి తదితరులు పాల్గొన్నారు.









# భారీ ర్యాలీలతో గణేష్ నిమజ్జనం

- నాగులవంచ బస్టాండ్ వద్ద
- ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు.

చింతకాని, సెప్టెంబర్ 1 మెట్రోఉదయం
చింతకానిమండలంలో వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం భారీ ర్యాలీలతో నడుస్తుంది. మండలంలో గణేష్ నిమజ్జనం భారీగా భక్తులతో ర్యాలీలు నిర్వహించుచున్నారు. నాగులవంచ బస్టాండ్ వద్ద జరిగిన గణేష్ లడ్డూ వేలం పాటను గ్రామానికి చెందిన ఎస్కే సైదులు దక్కించుకున్నారు .పూలదండలను పెద్దమ్మ తల్లి వీరబాబు దక్కించుకున్నారు.నిమజ్జన కార్యక్రమంలో హిందువులతోపాటు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యానికి ప్రత్యేకతగా నిలిచినారు .
నాగులవంచ బస్టాండ్ వద్దపెద్ద ఎత్తున బాణసంచా పేల్చుతూ నాగులవంచ పురవీధుల్లో ఊరేగించుతూ గణేష్ నిమజ్జనం చేసినారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు అంబటి శాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ ,జొన్నలగడ్డ మల్లేశ్వరి, తోట సత్యం, జల్ల వేలాద్రి, కందిమల్ల నాగేశ్వరరావు, నన్నక అప్పారావు ,ముప్పిడి వెంకటేశ్వర్లు,నిర్వాహకులుఅయినాల గోవిందరావు, బెంగళూరు బేకరీఎస్ ఏ రక్షిత్, మంద నిక్లేష్,
పేర బోయిన సతీష్ ,ఎస్ కే నాగుల మేర, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,జొన్నలగడ్డ సాయి,కంచర్ల పూర్ణచంద్రరావు, బిళ్ళ కంటి గోపి, దుగ్యాల బసవయ్య , బిళ్ళ కంటి వంశీ, వినోద్ , కామిశెట్టి కోటి ,కాసాని బాల కుమార్,ఆళ్ల గోపి ,అన్నవరపు వెంకటేష్,మేకల నవీన్ ఎస్కే అన్వర్ ,గంధం వంశీ,
పేర బోయిన మహేష్, వడ్డెబోయిన వీరబాబు, కందిమల్ల మహేష్,రాజస్థాన్ జోగయ్య,మంద జగన్,ఎస్ కే చిన్న మేర, ఎస్.కె అమీదు, ఎస్కే హాకీ,షేక్ ఉద్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట జిల్లాలో జర్నలిస్టు భవనాలు నిర్మించాలి


- నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి
- జర్నలిస్టులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి
- సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ఎదుట
- ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందించిన (టీఎస్ జే ఏ) నాయకులు



సూర్యాపేటసూర్యపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి
సూర్యాపేట జిల్లా నాలుగు నియోజకవర్గాల్లో అన్ని సౌకర్యాలతో కూడిన పక్క జర్నలిస్టు భవనాలను నిర్మించాలని ప్రతి చోట 500 చదరపు గజాలకు మించకుండా గౌరవప్రదంగా ప్రెస్ క్లబ్ భవనాలను నిర్మించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కందుకూరి యాదగిరి డిమాండ్ ప్రభుత్వాన్ని చేశారు.సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు నిలువ నీడ లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తమతో సేవలు చేయించుకుంటున్నారు తప్ప తమ సమస్యలను పరిష్కరించడంలో ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ త్వరలోనే తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.అదేవిధంగా అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాం బాబు మాట్లాడుతూ అక్రిడేషన్ల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలని నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రిడేషన్లను ఇవ్వాలన్నారు.అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మీడియా రంగంలో ఎంతోకాలంగా కొనసాగుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఈ విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. జర్నలిస్టులు అందరూ యూనియన్లకు అతీతంగా తమ హక్కులను సాధించుకునేందుకు సమస్యలను పరిష్కరించుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్, రాష్ట్ర నాయకులు బరి గల విజయ్ కుమార్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్,జిల్లా నియోజకవర్గ పట్టణ మండలాల నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్, కొమ్మ గాని సైదులు గౌడ్, బచ్చలకూరి వెంకన్న,చందుపట్ల శ్రీకాంత్, కొండా

## కుంకుమ పూజలు అన్న ప్రసాదం పంపిణీ





రాయికల్, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):
రాయికల్ పట్టణంలోని వినాయక మండపాల వద్ద కుంకుమ పూజలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని ఒడ్డెరకాలనీ లో గణపతి ఉత్సవాలను నిర్వాహకులు వైభవంగా చేస్తున్నారు.సోమవారం అర్చకులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి అష్టోత్తర శతనామావళి చే ఒడ్డెరకాలనీ కి చెందిన మహిళలు, సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు .ఈ పూజల్లో సూర రాజు , అల్లెపు యోగేశ్వర్, సూర ప్రవీణ్, కందిమణికంఠ,అల్లెపు లక్ష్మి,సూర లక్ష్మి,కంది మంజుల,పల్లపు విఘ్నేశ్, బోదాసు మణి కుమార్,రిషిక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాదం పంపిణీ చేశారు

## లక్ష్మీ గణపతి పూజ కుంకుమార్చన



రాయికల్, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో వినాయకుని నవరాత్రి ఉత్సవాల భాగంగా సోమవారం రోజున గుడేటి రెడ్డి సంఘంలో మహిళలచే లక్ష్మీ గణపతి పూజ, లక్ష్మీ కుంకుమార్చన పండితులు శివశంకర శర్మ ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదాలు అన్నదానం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుడేటి రెడ్డి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, నాయకులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సంతాజీని ఘనంగా సన్మానించిన హింగే భాస్కర్

- శాలువాత్వ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు
- తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లాల నాయకులు
- ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు



హుస్నాబాద్ ఎల్కతుర్తి ( 01 సెప్టెంబర్2025 మెట్రో ఉదయం ఆర్సి ప్రతినిది హుస్నాబాద్) హుస్నాబాద్ నియోజకవర్గం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి కీ ఎల్కతుర్తి భీమదేవరపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా వారిని సోమవారం రోజు కలిసి శాలువాతో సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి కరీంనగర్ హనుమకొండ జిల్లాల అధ్యక్షులు ఇంగే భాస్కర్ సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు వరికెల కిషన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని రైతుకు ప్రతి విషయంలో తోడుగా ఉండి సాగుతానని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు హింగ్ ఏ భాస్కర్. వరికెల కిషన్ రావు. ఇంగే రవీందర్. కొప్పు తిరుపతి. మాధవరావు. రమేష్. రాజు. తదితరులు పాల్గొని సంతాజిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటలతోనే రిజర్వేషన్లు సాదించుకున్నాం



బీసీ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య
హుజూర్నగర్ సూర్యపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటాల ఫలితమమే నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ.... స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించిన దాని వెనక తమ సంఘం యొక్క నిరంతర పోరాటం ఉన్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రస్థాయి నాయకులు కార్యకర్తలు విశ్రమించకుండా పట్టు వదలకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 600 మండలాల్లో తమ సంఘం కార్యకర్తలు చేసిన ధర్నాలు రాస్త రోకోలు నిరసన ప్రదర్శనలు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేసిన అసమాన పోరాటాల ఫలితంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సంక్రమించాయని, అనేకమంది బీసీ ఉద్యమాన్నిబీసీ కులాలను అడ్డం పెట్టుకొని తరచూ పార్టీలు మారుతూ అనేకమైన ఉన్నత పదవులు పొందుతూ కోట్లాది రూపాయల అక్రమ సంపాదన అనుభవిస్తూ బీసీలకు ద్రోహం చేసే పార్టీలలో చేరి బూటకం సత్యాగ్రహ దీక్షలు చేసినవారికి ఇది చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు.
గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కనీసం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేస్తానికి కూడా భయపడి, దాక్కున్నవారు బీసీల గురించి మొసలి కన్నీరు కార్చారని....కారుస్తున్నారని ఏది ఏమైనప్పటికి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు ఆయన ప్రకటించారు సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు అశోక్, పసుపులేటి సోమయ్య, శ్రీనివాస్ జక్కుల రమణ, ప్రసాద్ ఉన్నారు

## పట్టుబడిన వాహనాల వేలం



హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి
హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసు లలో సీజ్ చేయబడిన 15 వాహనాల కు సెప్టెంబర్ 3 వ తేదీ బుధ వారం ఉదయం 10 గంటల కు హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ ఆర్. లక్ష్మా నాయక్ ఆద్వర్యంలో వేలం నిర్వహించబడును.లిఇట్టి వాహనాల వేలం లో పాల్గొన దల్చిన వారు అదే రోజు ఉదయం 9 నుండి స్టేషన్ నందు ముందస్తుగా దరావత్ రుసుము చెల్లించి పాల్గొనాలనితెలియజేశారు

## నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

- వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సిపిఎం బృందం.



చింతకాని సెప్టెంబర్ 1 మెట్రోఉదయం
చింతకాని మండల పరిధిలోఅధిక వర్షాల వలన నష్టపోయిన రైతన్నలనే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు డిమాండ్ చేశారు మండల పరిధిలోని నాగిలిగుండ గ్రామంలో గత పది రోజుల నుండి ఎడ తెరపీ లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు ప్రధానంగా పెసర,పత్తి పంటలు నీట మునిగి పెద్ద మొత్తంలో రైతులు నష్ట పోయారని ఆయన తెలిపారు వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతుల జాబితా ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు పెసర పంట కోత దశకు వచ్చిన నాటి నుండి అతి భారీ వర్షాల వలన పంట పైనే మొక్కలు వచ్చి పెద్ద మొత్తంలో పంట నష్టం జరిగిందని,పత్తి పంట భారీ పెట్టుబడి పెట్టి సాగు చేస్తే భారీ వర్షాలకి పత్తి పంట నీట మునిగి,ఊటలు తీస్తూ పత్తి పంటకు నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు...పెసర పంటని మార్క్ ఫైడ్ ద్వారా కొనుగోలు చెయ్యాలని,నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని పెసర కి 50,000/-రూ,పత్తి పంటకు 50,000/-రూ.వరి కి 25000 /రు -ఎకరాకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు... పంటల పరిశీలించిన వారిలో సిపిఎం పార్టీ మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, అపార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము నాయకులు మడిపల్లి కిరణ్ బాబు గడ్డం కోటేశ్వరావు కొప్పులు వీరయ్య పులి మదిని రాము జమ్ముల దామోదర్ రెడ్డి వెంకన్నతదితరులు పాల్గొన్నారు

# గాంధీ ఆసుపత్రిని 3 వేల పడకలకు అప్ గ్రేట్ చేయాలి

- సమస్యలను తీర్చాలని ప్రభుత్వానికి వినతి
- గాంధీ ఆసుపత్రిలో పీవైఎల్ ప్రతినిధుల పర్యటన



సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆసుపత్రుల్లో ఒకటైన గాంధీ ఆసుపత్రి మూడు వేల పడకలతో, అన్ని సౌకర్యాలతో అప్ గ్రేట్ చేయాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీ.వై.ఎల్) నాయకులు డిమాండ్ చేశారు. వేల పడకల పరిమితిని కలిగి ఉన్నా, రోజూ దాదాపు రెండున్నర వేల మంది రోగుల ఇన్ పేషెంట్లు రావడంతో ఆసుపత్రిలో అనేక సౌకర్యాలతో రోగులు అవస్థ పడుతున్నారన్నారు. పి.వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆసుపత్రిని సందర్శించారు. రోగులతో, వారి సహాయకులతో మాట్లాడారు ఎమర్జెన్సీ బ్లాక్ ఇతర ఓ.పి బ్లాకులను సందర్శించారు. వారి దృష్టికి వచ్చిన సమస్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజకుమారి దృష్టికి తీసుకెళ్లారు. ఎమర్జెన్సీ వార్డులో నీళ్లు పై నుంచి లీకవుతున్నాయని, టాయిలెట్స్ వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, స్కానింగ్ మెషిన్లు ఒకటే పని చేయడంతో పేషెంట్లు 10, 15 రోజులు డేట్లు ఇస్తున్నారని, ఓపికౌంటర్లు సరిపోక గంటల తరబడి వేచి ఉండాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించి ఇబ్బందులు తొలగించాలని లేనియెడల ఆసుపత్రి ముందు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.పీ.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం . రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు బి.ఎస్. కృష్ణ కొల్లూరు భీమేష్, హైదరాబాద్ ఉపాధ్యక్షులు కుంబోజి కిరణ్, కే. మల్లేష్, సహాయ కార్యదర్శిలు బంగారు శ్రీనివాస్, బాలు, నగర కోశాధికారి ప్రకాష్, నగర నాయకులు రాజు, సాయి, అంజి, రాము, అశోక్,టీయూసీఐ నాయకులు తలారి వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

- శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, ఆగస్టు 26 (మెట్రో ఉదయం)
సేవా కార్యక్రమాల్లో శ్రీరంగం ఫౌండేషన్ ప్రజల సహాయార్థం ఎల్లప్పుడూ ముందుంటుందని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు.
కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2, బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కలిసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్





కంటోన్మెంట్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పరిచయ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఏకైక ఎమ్మెల్యే కంటోన్మెంట్ నియోజకవర్గం శ్రీగణేష్ అని సుదర్శన్ రెడ్డి కి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ వారికి శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా టై అండ్ డై గణేష్ నిమజ్జనం



మెట్రో ఉదయం, భూధాన్ పోచంపల్లి ప్రతినిధి:
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డు వేలం పాటలో లక్ష 18 వేలు సంగం చంద్రయ్య కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వలు, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ తడక రమేష్, పద్మశాలి మహా సంఘం సీత శ్రీరామ్ అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్కారి నరసింహ, ఉపాధ్యక్షులు ఈపూరి ముత్యాలు, కుడికల రామనరసింహ, కోశాధికారి మంగళపల్లి రమేష్, సహాయ కార్యదర్శి గంజి బాలరాజు, నాయకులు అంకం మురళి, సూరపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# వినాయకుడి కృపతో అన్నదాన మహోత్సవం

- గాజుల రామారం డివిజన్ పోచమ్మబస్తిలో అన్నదానం




ఉదయం ప్రతినిధి (కుత్బుల్లాపూర్):
వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ పరిధి పోచమ్మబస్తిలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది పాల్గొని గణనాధుడిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ సీనియర్ నాయకులు పీట్ల మల్లేష్,పటేల్ గారి గోపాల్ గౌడ్,ప్రజాజ్వాల ఎడిటర్,సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు ముదిరాజ్ హాజరై భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సేవాభావం మరింత పెరగాలని,గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం ఘనంగా నిర్వహించారని,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారని,అన్నదానం మానవసేవలో అత్యున్నతమైనదని భావించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ,గణనాథుడి ఆశీస్సులతో సమాజంలో ఐక్యత,సహకారం పెంపొందేలా,ఈ కార్యక్రమం నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఏకదంత యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి,దాసు,వెంకట్ రెడ్డి,సింహాద్రి,మల్లేష్,శేఖర్,భరత్,జీవన్,ఉల్లాన్ ాండి, అనిల్, వంశీ, సాం నవదీప్,కార్తీక్,ఉపేందర్,శివ,జర్నలిస్టులు పెంటయ్య,పీట్ల శివకుమార్,యాకుబ్,గణేష్,నరేష్,జెల్ల శివ,పాండు ముదిరాజ్,శివ ముదిరాజ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మోండా డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం ఎమ్మెల్యే శ్రీగణేష్



కంటోన్మెంట్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
కంటోన్మెంట్ నియోజకవర్గం మొండా డివిజన్ పరిధిలోని వెస్ట్ మారేడ్ పల్లి ఎరుకల బస్తీ లో సోమవారం 61 లక్షల 50 వేల రూపాయలతో సిమెంటు రహదారుల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక లతో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గ చరిత్రలో రాష్ట్ర విభజనకు ముందుగానీ, తరువాత గాని ఈ స్థాయిలో నిధులు మంజూరు కాలేదని. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నా అభ్యర్థన మేరకు ప్రత్యేక చొరవ చూపించి అదనపు నిధులను కేటాయిస్తున్నారని. దీనిలో భాగంగా మోండా డివిజన్ లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు 2 కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని. ఆ నిధులలో నుంచి 61లక్షల 50 వేల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేశామని. మోండా డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి విషయంలో అగ్రగామిగా నిలపడమే కాకుండా ఆదర్శవంతంగా ఉండేందుకు తన వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని. మరిన్ని అదనపు నిధులను తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని. అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయ లక్ష్మి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, టెంపుల్ కమిటీ చైర్మన్ లు అరవింద్ యాదవ్, గౌరీ శంకర్, కాంగ్రెస్ నాయకులు ,నంది కంటి రవి, బాబూరావు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వైడబ్ల్యూఏ అసోసియేషన్ ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని సందర్శించిన మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం)
వినాయక నవరాత్రుల్లో భాగంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్) అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సోమవారం ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైడబ్ల్యూఏ (యూత్ వెల్ఫేర్ అసోసియేషన్)సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్, శ్రీనివాస్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, కఠోర శ్రమతోనే ఉన్నత శిఖరాలను అందుకుంటారు ఎమ్మెల్యే శ్రీగణేష్

- స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ 69వ గేమ్స్ ప్రారంభం



కంటోన్మెంట్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరిధి 69 వ స్కూల్ గేమ్స్ (కబడ్డీ ,ఖోఖో)ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ సోమవారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యతో పాటు క్రీడల ఆవశ్యకతను వివరించి, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, కఠోర శ్రమ చాలా అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, స్పోర్ట్స్ యూనివర్సిటీని నెలకొల్పి పిల్లలలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడలకు బడ్జెట్లో కూడా అధిక నిధులు కేటాయించేలా చేశారన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలంపిక్ క్రీడలలో 2 ఈవెంట్లను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని ఆసరాగా చేసుకుని విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి దేశంలో తెలంగాణ కీర్తి పతాకను ఎగరవేయాలని చెప్పారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రియదర్శిని,7 డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ సుధాకర్, డిప్యూటీ డిఇఓ గుండప్ప, ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ప్రసన్న, మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ క్రీడా కారిణి చేపుర్వ ప్రవళికను అభినందించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్




సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
జాతీయ క్రీడల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సితాఫలమండీ ప్రాంతానికి చెందిన సుప్రసిద్ధ సాఫ్ట్ బాల్ క్రీడా కారిణి చేపుర్వ ప్రవళీక ను సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. తాజా గా చైనా లో జరిగిన ఆసియా కప్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రవలిక తెలంగాణా రాష్ట్రం నుంచి భారత దేశ జట్టులో ప్రాతినిద్యం పొంది తన సత్తాను చాటుకుంది. స్పోర్ట్స్ అధారిటీ అఫ్ తెలంగాణా నుంచి నగదు పారితోషికాన్ని పొందింది. సికింద్రాబాద్ లోని తన నివాసంలో ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ... ప్రవలిక తన సామర్ధ్యంతో తెలంగాణా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింప చేసిందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించి ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఈ. చంద్రశేఖర్ తో పాటు నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడకండి తగ్గించి చెట్లను పెంచండిబిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు




నాచారం, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):
తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్
వార్షిక జనరల్ బాడీ సమావేశం అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. పి. మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను తార్నాక వెల్ఫేయా అసోసియేషన్, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థిగా ఏబీవీపీ నుంచి అంకితభావంతో పని చేస్తూ నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తార్నాక వాసులకు ఎంతో గర్వకారణం అని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు డా. రామేశ్వర్రావు, జలేందర్ రెడ్డి, న్యాయవాధి యమున, డా. లక్ష్మీనా రాయణ, హుస్సేన్, హరికుమారి, నిరంజన్బాబు, స్వరూపారాణి, రవి శోభాకర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం
02.09.2025

# గౌరవ డాక్టరేట్ పొందిన హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ జాతీయ అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్






మహబూబాబాద్, సెప్టెంబర్ 01,(మెట్రో ఉదయం):
హైదరాబాద్ ఆగస్టు 30 నాంపల్లి సురవరం ప్రతాపరెడ్డి నాంపల్లి తెలుగు యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్నేషనల్ అక్రిడేషన్ అమెరికా, మరియు ఏషియన్ వేదిక్ కల్చరల్ రీసెర్చ్ ట్రైనింగ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిరోజ్ థామస్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, ఫిలిం యాక్టర్ ఘర్షణ శ్రీనివాస్, వందే భారత్ సేవ్ ఇండియా మూవీ డైరెక్టర్. డాక్టర్ మల్లం రమేష్, స్ఫూర్తి సొసైటీ సర్వీస్ ఇండియా అడ్వైజర్ గుండూరి చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా కోఆర్డినేటర్ ఆకుల మంజుల, ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈరోజు శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ కు గౌరవ డాక్టరేట్ అందుకోవడం జరిగింది, సందర్భంగా అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ,గత కొద్ది సంవత్సరాలుగా నిస్వార్ధంగా సామాజిక సేవ చేస్తున్న సందర్భంగా ఎన్నో కార్యక్రమాలు సమాజంలో జరుగుతున్న అంతరాలు, వివక్షత, మహిళలపై, స్త్రీలపై బాలబాలికలపై అన్యాలు అక్రమాలు నిరంతరం పోరాటం చేయడము ఎంతోమందికి ఉత్తేజాన్ని ఆదర్శం ధైర్యాన్నిస్తుంది, విద్యార్థులు ప్రజలు సమస్యలు ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ఈ రోజు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, మరియు దానితో మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు, ఇంకా సమాజానికి నా వంతుగా ఆర్గనైజేషన్ తరపున సేవలు అందిస్తానానీ వారు సందర్భంగా హమ్మి ఇవ్వడం జరిగింది,

## రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి సెప్టెంబర్ 1 , ( మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి )
కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పీసీసీ కార్యదర్శిని దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో మాజీ జడ్ పిటిసి వెంట దోమకొండ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు, విడ్కోలు



అంబర్ పేట్, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):
సారెడ్డి ఎరుకలరెడ్డి, సూర్య దంపతుల కుమారులు సుకృత్ రెడ్డి, సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడికి ఐదు రోజుల పాటు వేదమంత్రాలతో అంగరంగ వైవభంగా పూజలు నిర్వహించి, గణనాధునికి విడ్కొలు పలికారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో ఆల్విన్ కాలనీకి చెందిన ముత్తోజు సింహాద్రి, శ్రీదేవి దంపతుల కుమారుడు ముత్తోజు రఘువీర్, ప్రియాంక దంపతులు రూ.31 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దీపిక, రాధిక, విహానా కార్తీకేయ, తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడుల పెన్షన్ వద్దు - పాత పెన్షన్ ముద్దు




అంబర్ పేట్, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):
గత 20 సంవత్సరాలుగా ఉద్యోగుల ప్రయోజనాలను తుంగలో తొక్కుతూ వారి మలిదశ భవిష్యత్తును షేర్ మార్కెట్ కు తాకట్టు పెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను సెప్టెంబర్ 2004 నుండి అమలు చేయడం వల్ల ఉద్యోగులందరికీ తీవ్ర నష్టం కలుగుతుందన్నారు ఉద్యోగులు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ లోప భూయిష్టంగా ఉంటూ అంతంత మాత్రంగానే ఆర్థిక ప్రయోజనాలను కలిగిస్తూ అసంపూర్ణ పథకంగా మిగిలిపోయిందన్నారు. ఉద్యోగుల జీవితాలను మార్కెట్ శక్తులకు అప్పగించే కుట్రలో భాగంగా అమలు జరుగుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రేమ్ ల పిలుపు మేరకు సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కదిలి వచ్చి నల్ల బ్యాడ్జీలు ధరించి బాహుబలి గేట్ నుండి సౌత్ ఈస్ట్ గేటు వరకు సిపిఎస్ ను రద్దు చేయాలి, ఓ పి ఎస్ ను అమలు చేయాలి అని ముక్త కంఠం తో నినదిస్తూ పెద్ద ఎత్తున పాత పెన్షన్ సాధన పోరాట ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి హాజరైన సచివాలయ ఉద్యోగులకు, ర్యాలీకి సహకరించిన వారికి ప్రెసిడెంట్ ధన్యవాదాలు తెలిపారు.

## భాగవత విలువలను పాటించాలి..!

• డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్..



ఉదయం ప్రతినిధి - పాలకుర్తి:
విద్యార్థులు సాంకేతికంగానే కాకుండా సామాజిక విలు వల్ని పెంపొందించుకోవటానికి భాగవత పద్యాలను నేర్చుకోవాలని పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాం ప్రసాద్ అన్నారు. సోమవారం పాలకుర్తి మండలం బమ్మెర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో శంకరమంచి మాట్లాడుతూ మహాభాగవతం అజరామరమైనటువంటి రచన అని కవిత్వం అనే పాలల్లో భక్తి అనే పంచదారను కలిపి రసాయనంలా తయారుచేసి జాతికి అందించిన మహాకవి బమ్మెర పోతన అన్నాడు. భక్తితో పాటు సామాజిక విలువల్ని మానవీయ మూల్యాలను ప్రబోధించిన పోతన భాగవతాన్ని విద్యార్థులు అధ్యయనం చేయాలని చెప్పారు. పోతన పద్యాలను నేర్చుకున్న విద్యార్థులకు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర పరిశోధకులు కేవీజీకే ఆచార్యులు ఎస్ శ్రీకాంత్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కేంద్ర నిధుల తో మండలంలో అభివృద్ధి పనులు

- 1.50 లక్షల రూ.ల తో సోలార్ లైట్లు ఏర్పాటు
- 12 లక్షల రూ.ల తో అంగన్వాడి భవన ఏర్పాటు కు నిధులు మంజూరు
- జిల్లా-మండల నాయకులు మల్లారెడ్డి,పోగుల రాజు



చిన్న శంకరం పేట, సెప్టెంబర్:1, మెట్రో ఉదయం- ఏ.ప్రతాప్:మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండల కేంద్రంలో మెదక్ ఎం.పీ. రఘునందన్ రావు చిత్రపట కి పాలాభిషేకం ను, బిజెపి గ్రామ,మండల,జిల్లా నాయకులు సోమవారం రోజున చేశారు. శంకరంపేట గ్రామంలో మెదక్ ఎం.పీ. 1.50 లక్షల రూపాయల నిధులచే మంజూరు చేయబడ్డ సోలార్ హైమాస్ లైట్ల ను కషీర్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు పోగుల రాజు చెప్పారు. గ్రామం లో 12 లక్షల రూపాయల నిధుల తో,అంగన్వాడీ బిల్డింగ్ ను ఈ జి ఎస్ నిధుల ద్వారా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంజూరు చేసినట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పోగుల రాజు తెలిపారు. మండల కేంద్రానికి ఒక మినీ ఫంక్షన్ హాల్/కమ్యూనిటీ హాల్ కావాలని గౌరవ ఎంపీ రఘున్న గారిని అడగడం ఆయన సానుకూలంగా స్పందించినట్లు బిజెపి జిల్లా నాయకులు, పిఎసిఎస్డై- రెక్టర్ జనగామ మల్లారెడ్డి తెలిపారు. చేగుంట రైల్వే గేట్ బ్రిడ్జి నిర్మాణానికి 44 కోట్లు రూపాయలను మెదక్ ఏం.పి.రఘునందన్ రావు ఇటీవలే మంజూరు చేసినట్లు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు మంజుల, మేడి శ్రీను, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, నిద్రబోయిన స్వామి,యచం వెంకన్న, మూర్తి శంకర్, శ్రీశైలం, కిషోర్,మేడి యాదగిరి, మేడి వెంకట్రాములు,చాకలి శేకులు, సిరిగద్దె ప్రకాష్, నిద్రబోయిన కిషన్,గంగులు, బండారు రవీందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## వినాయక నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు



ములుగు జిల్లా ప్రతినిధి, ఉదయము, సెప్టెంబర్ 01 :
ములుగు మున్సిపాలిటీ పరిధి లోని తోగుకుంట గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని ములుగు పోలీస్ %జఱ, ూ×% ములుగు తహసీల్దార్, మున్సిపల్ %ాజు% , మేనేజర్ తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సంపత్. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తోపు కుంట వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నామని ఏలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు

## ఘనంగా గణనాథుడికి పూజలు...!

- నవరాత్రి ఉత్సవాలలో కోలాహాలం.
- అన్నదాన కార్యక్రమం...
- భజనలు... భక్తుల పూజలు.



ఉదయం ప్రతినిధి - పాలకుర్తి :
నవరాత్రి ఉత్సవంలో భాగంగా పాలకుర్తి తో పాటు మండల వ్యాప్తంగా గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భజన ఆటపాటలతో ఎంతో వైభవంగా కోలాటాలతో భక్తులు గణనాధునికి పూజలు నిర్వహించారు. మహిళలు కుకుమార్చన పూజలు , ప్రసాదాలు, గణనాధునికి సమర్పించారు.

## ఘనంగా మహా కవి పోతన జయంతి వేడుకలు

- బాసరకు దీటుగా పోతన మందిరం..
- పోతన మందిరంలో అక్షరాభ్యాసం చేయించాలన్నది మాజీ మంత్రి
- ఎర్రబెల్లి ఆలోచన..




ఉదయం ప్రతినిధి -పాలకుర్తి :
పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోతన జయంతి (భాగవత ఉద్భవ దినం) నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా కవి పోతన కు బమ్మెర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపి నివాళులర్పించి మహా కవిని స్మరించుకుంటూ- అనంతరం వారు మాట్లాడుతూ పోతన గొప్పతనాన్ని వివరిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బమ్మెర పోతనను 7.5 కోట్లతో పోతన మందిరాన్ని మరో బాసరగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో అభివృద్ధి చేశారు. పోతన జయంతి ఉత్సవాలకు పూర్తి సహకారం అందించారు. ఈ పోతన జయంతి ఉత్సవ కార్యక్రమంలో యేన్నకుస య్యాకయ్య, జంపాల రాజు,దేవసాని నరేష్,-శివరాత్రి సోమయ్య, దేవసాని గట్టయ్య, బొంకురి యాకయ్య, ఏనుగుతల రవి, పల్లపు ఐలయ్య
వంగాల గణేష్ పాల్గొన్నారు.

# నూతన తెలంగాణ బహుజన ఉద్యమ రథ సారథులను కలిసిన డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్,బృందం



మహబూబాబాద్, సెప్టెంబర్ 01,(మెట్రో ఉదయం) : తెలంగాణ లో బహుజన రాజ్యం లక్ష్యంగా భారత దేశ బహుజన ఉద్యమ రథ సారథి జాతీయ అధ్యక్షులు, నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి, మాజీ రాజ్య సభ సభ్యురాలు ఆదరణీయ గౌరవీయురాలు బహెన్ కుమారి మాయావతి గారు జాతీయ సమన్వయ కర్త గా మాజీ ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ అత్తార్ సింగ్ రావు గారిని, అలాగే మాజీ బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గారిని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ గా, అలాగే మాజీ డిప్యూటీ మేయర్ బడంగ్పేట్ ఇబ్రామ్ శేఖర్ గారిని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ లక్నో లో 27 వ తారీకున జరిగిన కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా నూతనముగా నియామకం చేయబడిన ఇబ్రామ్ శేఖర్ గారు నిన్న అనగా 29 వ తారికున రాజీవ్ గాంధీ విమానశ్రయం కు రావడం జరిగింది. ఈ సందర్భమును పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల నుండి బహుజన్ సమాజ్ పార్టీ శ్రేణులు వేలాది గా తరలి వచి 500 పై చిలుకు కార్లతో దాదాపు 5 వేల మంది కార్య కర్తల తో ర్యాలీ గా వచ్చి రాష్ట్ర కార్యాలయం లో నేషనల్ కోఆర్డినేటర్, సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్, స్టేట్ కోఆర్డినేటర్ లా ఆధ్వర్యం లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజక వర్గం నుండి మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా ఇంచార్జి విజయ్ కాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను, మరియు డోర్నకల్ నియోజ్క వర్గ ఇంచార్జి పార్వతి రమేష్ నాయక్ ఆధ్వర్యం లో నియోజ్క వర్గ కార్యకర్తలు అధ్యక్షుల వారికి మరియు నూతన రథ సారథులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ గారు డోర్నకల్ లో 2023 శాసన సభ ఎన్నికల్లో బీజేపీ కంటే మనకు ఎక్కువ ఓట్లు వచ్చాయి అని గుర్తు చేస్తూ ఈ సారి ఇంకా బాగా కష్టపడాలి అని రాష్ట్ర అధ్యక్షులు గా అలాగే రాష్ట్ర కమిటీ తరుపున పూర్తి సహకారం ఉంటుంది అని , రాబోయే రోజులలో డోర్నకల్ నియోజక వర్గం మహిళా నియోజక వర్గం అయ్యే అవకాశం ఉంది అని తెలయ చేశారు, అంతకు ముందు మీడియా సమావేశం లో నూతన అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ గారు తెలంగాణ లో బహుజన రాజ్యం స్థాపన కు మీరు ఇలాగే కష్టపడాలి అని, ఉత్తరప్రదేశ్ తరువాత ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాధికారం రావాలి అని కలలు కన్న కాన్షీరామ్ గారి కలను మన నాయకురాలు బహెన్ కుమారి మాయావతి గారి నాయకత్వం లో సహకారం చేసుకుందాము అని తెలియ చేశారు. అలాగే ఈ ఉద్యమం తప్ప ఏ ఉద్యమము మన బహుజనుల తల రాతలను మార్చదు అని కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచిన ఓటు తో కాన్షీరామ్ గారు చెప్పిన విధముగా వారి పని విధానంలో ఓట్లు మావి సీట్లు మీవా ఇక పై చెల్లదు ఇక పై చెల్లదు అనే నినాదం తో మనం ముందుకు సాగాలి అని చెప్పడము జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఊరి నుండి కేవలం 5 మంది బహుజన ఉద్యమ శ్రేయోభిలాషులను గుర్తించి వారికి ఉద్యమ కొరకు కావలసిన విషయంగా ఎడ్యుకేట్ చేసి, వారిని ఉద్యమం కొరకు, మన ప్రజల కొరకు సంఘర్షించే విధముగా తయారు చేసి వారిని వ్యవస్థీకరించి ఉద్యమాన్నీ బలోపేతం చేయాలి అని తెలియ చేశారు. తప్పకుండా 2028 లో బహుజన రాజ్యమును తెలంగాణ లో వస్తుంది అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమం లో మరిపెడ మండల సెక్రటరీ నితిన్ నాయక్ గారు, మరిపెడ మండల ఇ సీ సభ్యులు రామ రావు గారు తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఎస్. విద్రోహ పెన్షన్ దినం నిరసనలో ఉపాధ్యాయుల

- **మెదక్ జిల్లా ఎస్.టి.యు. ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య**

2004 సెప్టెంబర్ 1 నుండి ఉద్యోగ టీచర్ల కు పెన్షన్ రద్దు విద్రోహం

చిన్న శంకరంపేట, ఆగస్టు:31, మెట్రో ఉదయం- ఏ.ప్రతాప్: తెలంగాణ రాష్ట్రంలో ని రాష్ట్ర ఉపాధ్యాయ అన్ని సంఘాల పిలుపుమేరకు, రాష్ట్రం లోని అన్ని పాఠశాలల్లో భాగంగా,మెదక్ జిల్లా చిన్న శంకరం పేట మండలంలోని అన్ని పాఠశాలలలో, "పెన్షన్ విద్రోహ దినం"కార్యక్రమంను, ప్రభుత్వంపై నిరసనగా, వ్యతిరేకంగా, జరుపుకుంటున్నామని మెదక్ జిల్లా ఎస్టియు ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. సెప్టెంబర్ 1 సోమవారం రోజున చిన్న శంకరం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ విద్రోహ దిన నిరసన కార్యక్రమం ను ఉపాధ్యాయులు, పాఠశాల విరామ సమయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య ఆధ్వర్యంలో జరిగింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి "ఓ పి ఎస్" ను పునరుద్ధరించాలని కర్రె పోచయ్య డిమాండ్ చేశారు. సిపిఎస్ విద్రోహ పెన్షన్ విధానంను 2004 సెప్టెంబర్ 1వ తేదీ నుండి అమలులోకి వచ్చిందని, నాటినుండి నే టివరకు సిపిఎస్ లో ఉన్న ఉద్యోగ-ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందితే, వారికి వచ్చే పింఛన్ సుమారు 2,000 రూపాయలు మాత్రమే అని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎస్ ఉద్యోగ-ఉపాధ్యాయులు నుండి రికవరీ చేస్తున్న సిపిఎస్ డబ్బులు ప్రతి నెల ఎక్కడ ఉన్నాయో ? తెలియని పరిస్థితి అని ఆయన అన్నారు. సిపిఎస్ ని రద్దు అయ్యే వరకు ఎస్ టి యు- టిఎస్ దశలవారి పోరాటానికి సిద్ధంగా ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు.

2004 నుండి వివిధ దశలల్లో ఎస్టీయు సిపిఎస్ దోపిడీ పెన్షన్ విధానం ను నిర్మూలన కోసం ఉద్యమాలు చేస్తుంది అది కర్రె పోచయ్య మాట్లాడారు. అట్లాగే ఎస్టీయు మెదక్ జిల్లా శాఖ 2015లో రాష్ట్ర సంఘం ఆదేశం మేరకు, మెదక్ జిల్లాలో సంగారెడ్డి పట్టణలివేదికగా "ఒకే పెన్షన్- ఒకే సర్వీస్ రూల్ "నినాదం తో ఓ పి ఎస్ పెన్షన్ విధానం ను పునరుద్దరణ చేసి, ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ను నిలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం కంకర బద్ధులై ఉండాలని, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం, ప్రభుత్వాలకులిసవాల్ విసురుతుందని ప్రధాన కార్యదర్శి అన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, వరంగల్ వేదికగా ఎస్టీయు సంగం కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలతో రాజి లేని పోరాటం చేస్తుందని, సిపిఎస్ అంతం ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘుం పంతం అని వేలాదిమంది ఉపాధ్యాయులతో ప్రభుత్వానికి ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్ష అని చాటి చెప్పిందని ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్ టి యు ప్ర. కార్యదర్శి అన్నారు. ఇతర సంఘాలు పోరాటాలు కాగితాల పై చేస్తున్నాయని కానీ, 1947 నుండి నేటి వరకు ఎస్టీయు ఉపాధ్యాయుల పక్షాన మాత్రమే ఉంటుంది అని, సి.పి.ఎస్ అంతం అయ్యేంత వరకు ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షం ఉంటు పోరాటం చేస్తుందని తెలిపారు. లినేడు 2025 సెప్టెంబర్ 1 నాడు నిర్వహించే " పెన్షన్ విద్రోహదినమ్" కార్యకమాన్ని చిన్న శంకరం పేట మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు విరామ సమయంలో నిరసనలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఎస్ టి యు టి - ఎస్ జిల్లా మండల నాయకులు, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రతన్, నాగరాజు, ఎల్ కిషన్, బాలరాజు, ప్రభాకర్, వసుంధర దేవి, సరిత, సునీత, ఎల్. మ%శీ%జుల, జలజ సి. మంజుల, పీ.వీ. దయాన, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- **పీఆర్టియు తెలంగాణ**
- **జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు:రాచర్ల శ్రీనివాస్, పసుల శంకర్**

వరంగల్, సెప్టెంబర్ 01,(మెట్రో ఉదయం): భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టర్ సమీకృత భవనం ముందు సెప్టెంబర్ ఒకటే తేదీన సిపిఎస్ విద్రోహ దినంగా నిరసిస్తూ టీజేఏసీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ సంఘం పాల్గొన్నది... ఈ కార్యక్రమంలో పీఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం ఉద్యోగులకు పెను శాపంగా తయారయిందని ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఆర్థిక సమస్యలతో బాధపడుతూ అభద్రత భావానికి గురవుతున్నారని... పాలకులు ఛేసిన తప్పిదాన్నీ గుర్తించి నేటి ప్రభుత్వం మేనిఫెస్టోలో సిపిఎస్ విధానం రద్దు చేస్తామని ఉద్యోగ ఉపాధ్యాయల అందరికీ హామీ ఇచ్చారు ఇచ్చిన హామీని ఇంకా అమలు చేయకపోవడం వల్ల ఎందరో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం సత్వరంగా నిర్ణయం తీసుకొని ఈ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ స్కీంను వెంటనే అమలు చేయాలని కోరారు ... కార్యక్రమంలో టీజేఏసీ చైర్మెన్, పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్,భూపాల్ పల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత, ఎల్కటి శరత్ ,మహేందర్ లతో పాటు ఉపాధ్యాయు పాల్గొన్నారు.




# నిర్మాణ కార్మికుల సంఘం

- **జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**



నర్సింహలపేట,సెప్టెంబర్ 01,(మెట్రో ఉదయం): నరసింహుల పేట మండల కేంద్రంలో 11 వ తారీకు జిల్లా మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం మండలంలో ఉన్నటువంటి బిల్డింగ్ రంగం కార్మికులు ఈరోజు ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు గునిగంటి మోహన్ గౌరవ సలహాదారు సురనేని మల్లయ్య అధ్యక్షులు ఎండి ఉస్మాన్ హలీ మండల కార్యదర్శి పొనుగోటి యాదగిరి కోశాధికారి డప్పు కాటి అశోక్ ముఖ్య అతిథులుగా బిల్డింగ్ రంగం ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం గారు ఎన్నికను నిర్వహిస్తూ కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాసభలు గత మూడు సంవత్సరాల కాలం నుండి నిర్వహించినటువంటి ఉద్యమాలు పోరాటాలు సాధించిన విజయాలను సమీక్షించుకొని తిరిగి వచ్చే మూడు సంవత్సరాలకు డిమాండ్స్ ను రూపొందించడం కోసం ఈ మండలంలో ఉన్నటువంటి స్థానిక సమస్యలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం కార్మిక వర్గం పై నిర్లక్ష్య వైఖరిగా వ్యవహరిస్తున్న తీరు కార్మిక చట్టాలు రద్దయిన వాటిని తిరిగి పునరుద్ధరించేంతవరకు కార్మిక వర్గం పోరాటానికి సమానత్వం చేయడం కోసం ఈ మహాసభల నిర్వహణ జరుగుతా ఉంది ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం ఈ మహాసభ ఆహ్వాన కమిటీ లోపల విజయాకర్ సురనేని మధు ఇసంపెల్లి యాకన్న దొంతు సత్తయ్య నీలం సత్యం మిడతపల్లి ఉప్పలయ్య షాబుద్దీన్ మాలోత్ రాజేష్ వీరందరూ వివిధ కమిటీల్లో భాగస్వాములు అవుతూ ఈ మహాసభలను జయప్రదం అవ్వడానికి కరపత్రాలు అలంకరణ మొత్తం మహాసభ జయప్రదం లో భాగస్వాములు కావాల్సిందిగా మొత్తం కార్మిక వర్గానికి పిలుపునిస్తూ వారందరినీ సమయత్వం చేయడానికి ఈ రోజు ఈ సమావేశం జరిగింది ఈ సమావేశ అధ్యక్షులు సిఐటియు మండల అధ్యక్షులు సురనేని మల్లయ్య అధ్యక్షతన జరిగింది

# విద్యానగర్ కాలనీ వినాయకుడి సన్నిధిలో కుంకుమార్చన



చౌటుప్పల్, సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం) పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో ప్రతిష్టించిన వినాయకుడి సన్నిధిలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళ గౌరీ పూజను కుమారి ముత్యాల నిత్య సిరి చేతుల మీదుగా ప్రారంభించారు. గౌరమ్మను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. వాయినాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, పండుగలు ఆధ్యాత్మికత తో పాటుగా ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు ముత్యాల రామనరసమ్మ, అయ్యాడపు అజిత, ముటుకుల్లోజు నీరజ, వనం మమత, బొడ్డు నిర్మల, కొంపల్లి లక్ష్మి ,దాడి పద్మ, బొబ్బిళ్ళ సుజాత, ముత్యాల ప్రేమలత, మండలోజు అమృత, దండం నవనీత, దాసోజు దివ్య, సూరోజు శోభారాణి, కందగట్ల శశికళ, చింతల రసజ్ఞ, అనిత, గర్దాసు వాణి, ఝాన్సీ, అదేవిధంగా విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ పాలకవర్గం, వినాయక ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల వద్ద కుమ్మర్లను పూజారులుగా నియమించాలి-సిలివేరు శ్రీనివాస్



చౌటుప్పల్, సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో గ్రామదేవతల వద్ద కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తంగడపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని మండల కో కన్వీనర్ తాడూరి వెంకటేష్, తీగుళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా సిలువేరు వెంకటేశం(బిగ్ బజార్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి సిలువేరు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు సిలువేరు ముత్యాలు, చంద్రకాంత్, గౌరవ అధ్యక్షులు సిలువేరు కృష్ణ, సలహాదారులు సిలువేరు నరసింహ, ఊషయ్య, శంకరయ్య, కోశాధికారి సిలువేరు ముత్యాలు, కార్యవర్గ సభ్యులు సిలువేరు నరసింహ, గాలయ్య, నగేష్, సత్తయ్య, వినయ్ కుమార్, ముత్యాలు, సిలువేరు వీరయ్య, సత్తయ్య, సత్యనారాయణ, నీలిగొండ యాదయ్య, లింగస్వామి, బొడ్డుపల్లి రాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు. నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.... కుమ్మరి వృత్తి పని పాటుదారులకు ఉచితంగా మట్టిని అందించాలని కోరారు. 57 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు అందించాలని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ వన్‌లో వెలసిన గణపతికి ఘనంగా పూజలు

- 2000 మందికి అన్నదానం నిర్వహించిన ప్రగతి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు
- విఘ్నాలను దూరం చేసి విజయాలను దరి చేర్చేవాడు వినాయకుడు
- జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం)
మొదటి పూజ అందుకునే విజ్ఞేశ్వరుడు విఘ్నాలను దూరం చేసి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాథుడు సింహాసనం పై కూర్చున్న మహాగణపతి కి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఆహ్వానం మేరకు జగద్గిరిగుట్ట సిఐ నరసింహా, సబ్ ఇన్స్పెక్టర్ శివాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దారి చేర్చేవాడు వినాయకుడని అన్నారు. అందుకే ఆయనను విగ్నేశ్వరుడు అంటారు. ఎంతోమంది దేవుళ్ళు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆది దేవుడిగా కొలుస్తారు. సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. భక్తులు, మహిళలు, కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు అందరూ కలిసిమెలిసి మహాగణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు దిలీప్ కుమార్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్ ముదిరాజ్, పంతం వెంకటేశ్వర్లు, రవికుమార్ యాదవ్, వాణి, అనిత శ్రీనివాస్ ముదిరాజ్, రవికుమార్ యాదవ్, బాలరాజు, పవన్ కుమార్ యాదవ్, యూత్ కమిటీ సభ్యులు అఖిల్ వర్ధన్, కపిష్, సుజిత్, కిరణ్, సూర్య తేజ్, తరుణ్, సాయి సుజన్, సాత్విక్, జీవన్, ఆదిత్య, మహిళా భక్తులు వాణి, అనిత, స్వాతి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బల్కంపేట్ సంక్షేమ సంఘం వినాయక మండపంలో మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి ప్రత్యేక పూజలు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రోఉదయం)
బల్కంపేట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వెలసిన శ్రీ విఘ్నేశ్వరుడి సన్నిధిలో సోమవారం జరిగిన అన్నదాన ప్రసాద వితరణ తోపాటు
శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమీర్పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం నిర్వాహకులు కొత్తపల్లి శంకర్ గౌడ్ ఈ సందర్భంగా ఆమెని శాలువాతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు, తో పాటు సంక్షేమ సంఘం సభ్యులు, అశోక్ యాదవ్, ప్రభు గౌడ్, వనం శ్రీనివాస్, తాళ్ల రజినీకాంత్ గౌడ్, కొమ్ము రవి, కట్ట బలరాం, గోవింద్ రాజ్, నవీన్ కుమార్, బిక్షపతి గౌడ్, కొత్తపల్లి రాజు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, గౌలికర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి జలంధర్ గౌడ్ లను వరించిన2025 జాతీయస్థాయిసేవ భూషణ్ పురస్కారం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01 (మెట్రో ఉదయం)
పర్యావరణ పరిరక్షణ కై మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలందర్ గౌడ్ దంపతులకు దక్కిన జాతీయ పురస్కారం
నం ఏం చేశానని ఆలోచన ప్రతి ఒక్కరికి రావాలి
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిరక్షణ సేవకులు, రక్షకులు,ప్రేమికులు పద్మావతి జలంధర్ గౌడ్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన మహాకవి శ్రీ దాశరధి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాల సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శతాధిక కవులకు ఘన సన్మాన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా కవులకు సేవకులకు కళాకారులకు పలువురికి అవార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తాల పద్మ జలంధర్ గౌడ్ దంపతులకు 2025 జాతీయ స్థాయి సేవా భూషణ్ ఆవార్డును లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 320-ఎ, డా. జి.మహేంద్ర కుమర్, లయన్ డా.ఇ.యస్. సూర్యనారాయణ చేతుల మీదుగా దంపతులను ఘనంగా సన్మానించి అందజేశారు. అనంతరం జాతీయస్థాయి సేవా




భూషణ్ అవార్డు గ్రహీత జలంధర్ గౌడ్ మాట్లాడుతూ...
ఈ అవార్డు నాకు రావడం ఎంతో సంతోషంగా గర్వకారణంగా ఉందనీ, ఈ అవార్డు రావడం నాపై మరింత బాధ్యతని పెంచుతుందనీ అన్నారు.
ప్రస్తుతం పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం అనేక విషపూరితమైన వాయువుల వల్ల పర్యావరణం ప్రకోపించడం ఓజోన్ పొర మందగించి పోవడంతో సూర్యుడు ద్వారా వచ్చే కిరణాలు నేరుగా భూమిపై పడటం వల్ల జీవకోటి అనారోగ్య పాలవుతుంది తెలిపారు. ప్రస్తుతం పెరిగిపోతున్న గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో ఎప్పుడు ఎండ ఉంటుందో ఎప్పుడు వర్షం పడుతుందో అనేది తెలియకుండా పోతుందనీ వెల్లడించారు. ప్రస్తుతం స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకోవాలంటే డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందనీ దానిని అధిగమించాలంటే ప్రస్తుతం ఉన్న తరుణంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ, తమ పుట్టినరోజు పెళ్లిరోజు ల తో పాటు ప్రత్యేకమైన రోజులలో తమకు వీలైన చోట మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా ప్రయత్నం చేసినట్లయితే. పచ్చదనాన్ని పెంచుకోవడంతో పాటు గ్లోబల్ వార్మింగ్ కు అడ్డుకట్ట వేసినవారమవుతామనీ అలాగే ప్రతి ఇంటి వద్ద, షాపుల వద్ద మొక్కలను, చెట్లను పెంచే వారికి ప్రభుత్వం పన్నుల్లో రాయితీలు ఇస్తే అది ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తాల ఫౌండేషణ్ సభ్యులు మక్తాల పద్మవతి, కె. వెంకటేష్, అంజనేయులు, ఎ.కృష్ణ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ



చౌటుప్పల్, సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం)
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కేవలం కాలేశ్వరం కమిషన్ల పేరిట కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్న నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో చౌటుప్పల్ లో భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అసెంబ్లీలో కాలేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి, కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు మోపడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయింది. రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది. పీసీ ఘోష్ నివేదికను తారుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తోంది.
తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా మా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని గట్టిగా హెచ్చరించారు.

# చౌటుప్పల వ్యాప్త ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




చౌటుప్పల్, సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం)
చౌటుప్పల మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన చౌటుప్పల తహసిల్దార్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా బూరుగు కృష్ణారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ, ఎన్నికల ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఓడ దాటినాక ఓడ మల్లయ్య ఓడదాటగానే బోడ మల్లయ్యలి అనే విధంగా అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టక ఇక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల పాలన, పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు, త్రాగునీరు, విద్య, వైద్యం, విషపూరితమైన కాలుష్యం, భూ సమస్యలు, రహదారులు, డ్రైనేజీ, సిసి రోడ్లు లాంటి సమస్యలు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మరుగుదొడ్ల నిర్మాణం, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అనేక సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందక ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మాట్లాడుతూ. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన సేవలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ. చౌటుప్పల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మాట్లాడుతూ. చౌటుప్పలకు గోదావరి కృష్ణా జలాలను అందించాలని డిమాండ్ చేశారు. భూభారతిలో రైతుల సమస్యలను పరిష్కరించి పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ. స్థానిక పరిశ్రమలలో అర్హులైన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చౌటుప్పల తహసిల్దార్ కి సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అవ్వరీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, చింతల సుదర్శన్, తడక మోహన్, బత్తుల దాసు, చీర్క సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, భోజ యాదయ్య, బాలరాజు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, పర్ని ధర్మారెడ్డి, తూర్పునూరు మల్లేష్ , కందగట్ల ఆనంద్, ఆకుల ధర్మయ్య, పల్లె శివ, పుల్లయ్య, చేవ గోనివెంకటేష్, కొండే శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, చికూర్ ఈదయ తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మఒడికిపయనమైన గణనాథుడు



నెల్లికుదురు సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం )
గణపతి నవరాత్రులలో భాగంగామండల కేంద్రంలోని ప్రసాద్ ఫోటో స్టూడియో ప్రొప్రైటర్,సీనియర్ జర్నలిస్టు సింగరం నాగేంద్రప్రసాద్ స్వర్ణలత దంపతులు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వారిస్వగృహంలో నిలుపుకున్న గణపతినిఐదు రోజులు ధూపదీప నైవేద్యాలతో పూజించి
సోమవా రం గంగమ్మ ఒడికి అంగరంగ వైభవంగా వెళ్లిరా గణపయ్య... .మళ్లీఏడాది తిరిగిరావయ్యా అంటూ..... ఆకేరువాగులోనిమజ్జనంచేయడానికిసాగనంపారు. గణవయ్యను సాగనంపేక్షణంలోవారి పిల్లలుచిన్నబుచ్చుకోనీకళ్ళుచమర్చారు.ఏదిఏమైనప్పటికి బొజ్జగణపయ్యను ఆటపాటలతో సాగనంపి ారు. ఈ కార్యక్రమంలోదీక్షిత్, లాలస ,తోటసునీల్, దండంపెల్లివెంకట సాయిలు, బూడిద రవీందర్, వెన్ను యాదగిరి తదితరులు ఉన్నారు

# నిరుద్యోగులకు శుభవార్త



- ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య .

శిక్షణ అనంతరం మంచి నైపుణ్యం గల వ్యక్తులుగా బయటకు రావాలి.

- ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి.
- బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోగ్రూప్ కమిషన్ పరీక్షలకు శిక్షణను ప్రారంభించిన కలెక్టర్.

సంగారెడ్డి ఉదయం (ప్రతినిధి సెప్టెంబర్ 1) సంగారెడ్డి జిల్లా ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య , సోమవారం సంగారెడ్డి లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

వెనుకబడిన తరగతుల కు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన యువకులకు ఉన్నత ఉద్యోగుల సాధన కోసం ప్రారంభించిన %ఱ+ూజ% గ్రూప్ ఎగ్జామ్ లు, %==దీ, ఝటట ంవశ్రీవషఱశీఅ% కమిషన్ పరీక్షలు, బ్యాంకింగ్ పరీక్షల శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అభ్యర్థుల నిర్దేశించి ఆమె మాట్లాడారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో %ఱ+ూజ% గ్రూప్స్ పరీక్షలు, ఆర్ ఆర్ బి బ్యాంకింగ్, పరీక్షల కు పోటీపడే నిరుపేదల కోసం ఉచితంగా శిక్ష ఆనందిస్తున్నది అన్నారు. నైపుణ్యం గల శిక్షకుల సహాయంతో నాణ్యమైన స్టడీ మెటీరియల్ సైతం అభ్యర్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.




ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ అధ్యాపకులు చెప్పే విషయాల పై పూర్తి పట్టు సాధించాలన్నారు. ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలించే అలవాటుతో పాటు తమ జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉన్నప్పుడే పోటీ పరీక్షల్లో రాణించగలుగుతారని ఏదైనా విషయాలలో సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు. అన్ని పోటీ పరీక్షలకు కామన్ గా ఉండే జర్నల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ పై అభ్యర్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ ఎకనామి ,పోలిటి, మెంటల్ ఎబిలిటీ టి అంశాలను క్షుణ్ణంగా చదవాలని అభ్యర్థులకు సూచించారు. ఈ శిక్షణలో అభ్యర్థులు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆకారపు జగదీష్, %ూాణ% సర్వే , స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# వరద నష్టంపై వివరాలు సమర్పించండి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి సెప్టెంబర్1) సంగారెడ్డి సమీకృత కలెక్టర్ కార్యాలయం ,ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాటిల్లిన నష్టాలపై సమగ్ర వివరాలతో తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతోభారీ వర్షాలు, వరద సహాయం పైన సెక్రటేరియట్ నుండి సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావానికి గురైన జిల్లాలలో నెలకొని ఉన్న పరిస్థితి గురించి కలెక్టర్లను



వాకబు చేశారు. తక్షణ సహాయక చర్యల కోసం నిధులు మంజూరు చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. విపత్తు సహాయ నిధిని కూడా ఆయా అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లోనూ మరో నెల రోజుల వరకు ఇదే రీతిలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచనలు చేసినందున ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా, కలెక్టర్, ఎస్పీలు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించాలని, సహాయక చర్యలు ముమ్మరంగా జరిగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీపీ కార్యాలయం ఎదుట సీ.ఎం దిష్టిబొమ్మ దహనం

కాళేశ్వరం జలంతో అమరవీరుల స్తూపానికి జలాభిషేకం

మెదక్ మాస్ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి, పి శశిధర్ రెడ్డి

చిన్న శంకరం పేట సెప్టెంబర్:1 మెట్రో ఉదయం, ఏ.ప్రతాప్:లిమెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బి ఆర్ ఎస్ శ్రేణులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను తగలబెట్టారు. విషయం తెలుసుకున్న శంకరంపేట పోలీసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను చదరగొట్టి మెదక్ మాజీ ఎమ్మెల్యేలు పట్లూరి శశిధర్ రెడ్డి, పద్మాదేవేందర్ రెడ్డి లను అరెస్టు చేసి విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అధికార కాంగ్రెస్ పార్టీ చేస్తున్న నిరారోపణలకు, సిబిఐ దర్యాప్తుకు నిరసనగా జిల్లాలో బి ఆర్ ఎస్ శ్రేణులు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంతకు ముందుగానే తెలంగాణ అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే పద్మక్క కాళేశ్వరం జలాలతో అమరవీరుల స్థూపానికి జలాభిషేకం చేశారు. మండల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అందరూ పాలాభిషేకంలో పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో పాటు, చేగుంట - మెదక్ రోడ్డు పై టి.ఆర్.ఎస్. నాయకులు రోడ్డు పై బైటా ఇంచారు. చిన్న శంకరంపేటలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే లతోపాటు టిఆర్ఎస్ నాయకులను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు పట్లూరి రాజు, మాజీ సర్పంచ్ ల ఫోరం నాయకుడు పూలపల్లి యాదగిరి యాదవ్, శంకరంపేట మాజీ సర్పంచ్ స్వతంత్ర కుమార్ గౌడ్, రామయంపేట మాజీ మార్కెటింగ్ చైర్మన్ గంగా నరేందర్, మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, శూల దయాకర్ తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ, ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన



కామారెడ్డి సెప్టెంబర్ 1 , ( మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటుచేసిన సమావేశంలో లింకు వర్కర్ స్కీం జిల్లా రిసోర్స్ పర్సన్ గర్డాస్ సుధాకర్ మాట్లాడుతూ: హెచ్ఐవి వ్యాపించే మార్గాల గురించి వివరించారు. ఆరోగ్యం కోసం మందులు తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం చేసినట్లయితే హెచ్ఐవి నుంచి ఎయిడ్స్ దశకు చేరుకునే అవకాశం ఉందన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు, ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి వివరించారు. వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యపు అలవాట్లు, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో రాణించే మార్గాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి, లింకు వర్కర్ బాల్ కిషన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి


- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి సెప్టెంబర్ 01 , ( మెట్రో ఉదయం జిల్లా ప్రతినిధి ) ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ: ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## లక్ష్మీపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా వినాయకుని ఉత్సవాలు

- భక్తితో కొలిచేమయ్య... ఓ బొజ్జ గణపయ్య!! దయతో మాపై కరుణించవయ్యా...:
- బ్రదర్స్ యూత్ సభ్యులు



మెట్రో ఉదయం న్యూస్ చిన్నంబావి

లక్ష్మిపల్లి గ్రామంలో "బ్రదర్స్ యూత్ "ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా అంగరంగ వైభవంగా వినాయకుని ఉత్సవాలు నిర్వహిస్తారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలలో భాగంగా బ్రదర్స్ యూత్ గణనాథుని దగ్గర ఐదు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుని దగ్గర ప్రత్యేక పూజలో బ్రదర్స్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్ని ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా కలిసి మెలిసి ఉండాలని లక్ష్మి పల్లి గ్రామంలో ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు ఉండాలని మహా గణపతి ఆశీస్సులు గ్రామంలో అందరిపై ఉండాలని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బ్రదర్స్ యూత్ సభ్యులు గణపతిని కోరారు. అలాగే లక్ష్మిపల్లి గ్రామంలో ఆ గణనాథుని ఆశీర్వాదంతో ప్రకృతి కరుణించి వాతావరణం అనుకూలించి పంటలు బాగా పండి ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని కులమతాలకు అతీతంగా జరుపుకునే వినాయక చవితి నవరాత్రి పూజలు ఫలించి ప్రజల కోరికలు నెరవేర్చాలని బ్రదర్స్ యూత్ సభ్యులు గణనాధుని వేడుకున్నారు.

# విశ్వసనీయత లేని పాలన కూటమి ప్రభుత్వంది

మాజీమంత్రి సాకే శైలజనాథ్

పుట్లూరు, సెప్టెంబర్ 1:(మెట్రోఉదయం)శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండల కేంద్రము లో జరిగిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం పార్లమెంటు పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వైయస్సార్ సీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించారు.నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... అమలు కానీ హామీలను ఇచ్చిన చంద్రబాబు నాలుకకు నరమే లేదు ఎందుకంటే హామీలు ఇవ్వడమే కానీ నెరవేర్చిన చరిత్ర ఆయనకు ఎప్పుడూ లేదు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అని తాను చెప్పుకుంటాడు కానీ ఈ సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఏదైనా మంచి పని ఉందా అని మాత్రం చెప్పుకోలేని పరిస్థితి.ప్రజలను ఎలా మోసం చేయాలో బాగా తెలిసిన వ్యక్తి చంద్రబాబు అలాగే ప్రజలకు ఎంత మంచి చేయాలో తెలిసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి, ఈ సంవత్సరకాలంలోనే ఈ



రాష్ట్ర ప్రజలందరికీ కూడా ఎవరు ప్రజలకు మంచి చేయగలరు ఎవరు ప్రజలను మోసం చేయగలరు అనే విషయాలను బాగా గమనించారు. సంవత్సర కాలం గడుస్తా ఉన్నా కూడా ఎలాంటి మంచి చేయకపోగా సుపరిపాలనలో ముందడుగు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కూటమి నాయకులు, మీ నాయకులకు మాత్రమే సుపరిపాలన ప్రజలకు కాదు అనే విషయాన్ని గమనించాలి. ఇక ప్రజలు ఏమైపోతే మాకెందుకులే అన్నట్టు పాలన సాగిస్తున్నారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు జీవితమంత దగా చేయడం మోసం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యల రాజకీయాలు చేస్తారు. మోసాలకు కేరాఫ్ గా చంద్రబాబు మారిపోయారు. అంటే ఆయన పాలన ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని చిన్నభిన్నం చేస్తూ ఒక విధ్వంసకర పాలన సాగిస్తున్నారు. ప్రజలు చంద్రబాబు నమ్మి మరొక్కసారి మోసపోయామని మా బ్రతుకులను అంధకారంలోకి తోచారని వాపోతున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న ప్రజా అవసరాలు తీరాలన్న అది కేవలం రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి చెందుతుంది ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే సాధ్యమవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల కన్వీనర్ మహేష్ రెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, గోకుల్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, జయరాం రెడ్డి, విష్ణు నారాయణ, నారాయణరెడ్డి, విశ్వనాథరెడ్డి, కృష్ణారెడ్డి రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచులు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మన పాఠశాల-మన ఆత్మ గౌరవం ప్రతిజ్ఞ చేసిన ఉపాధ్యాయులు,విద్యార్థులు



కొడిమ్యాల,సెప్టెంబర్ 1(మెట్రో ఉదయం): రిపోర్టర్ కొండూరి సురేష్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ప్రార్థన సమయంలో మన పాఠశాల- మన ఆత్మగౌరవం అనే నినాదంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.మన పాఠశాల ఆస్తులు,సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలని, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, నైతిక విలువలు పెంపొందించుకోవాలని, ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని, గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని,పాఠశాలలో వివక్షత లేని వాతావరణాన్ని సృష్టించడం,అందరం సమానం అనే భావనని తీసుకుని రావడానికి కృషి చేయాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) మండల అధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజగంగయ్య,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకట రమణరావు,జిల్లా నాయకులు గోనేపల్లి శ్రీనివాస్,కళ్యాణ్,అంకటి లింగారెడ్డి,మన్మథ రెడ్డి,రాజన్న,శ్రావణి,వనజ, భీమారం తపస్ మండల అధ్యక్షులు గడ్డం తిరుమల్ రెడ్డి,కొడిమ్యాల తపస్ మండల నాయకులు ఐలయ్య,ఎర్రోజు మోహనా చారి,నాగరాజు, ప్రశాంత్, దేవరాజ%శీ%,బొమ్మ సురేష్, జగదీశ్వర్, విజయ్ కుమార్, భూపతి రెడ్డి,వెంకటేశం, రామ్మోహన్,వెంకట భాస్కర్, ఉమేష్,సతీష్, అశోక్, తిరుపతి,పద్మజారాణి,కవిత, మునీశ్వరీ, మమత,శిరీష,గీత,పల్లవి, స్వాతి,తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా వున్న కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

### ప్రజావాణి ద్వారా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ




కొడిమ్యాల, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం): రిపోర్టర్ కొండూరి సురేష్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పోతారం,సూరంపేట పంప్ హౌస్ పరిధిలో అసంపూర్తిగా వున్నా కాలువల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేసి రైతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా సోమవారం కలెక్టర్ కు ప్రజావాణి ద్వారా వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ...గత ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే గెలిచిన 6 నెలల లోపే కాలువల పనులు పూర్తిచేస్తా,రైతుల కష్టాలను తొలగిస్తా అని హామీ ఇచ్చినప్పటికీ,ఇప్పటి వరకు పనులు ఏవీ జరగకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోందని,"ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా కాలువలు అసంపూర్తిగా వదిలేయబడటంతో పంటలకు నీటి సరఫరా లోపించి రైతులు దిక్కు తోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని,రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటున్న ఈ సమయంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి కాలువల పనులు పూర్తి చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఐక్య రైతు వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి, రేకులపెల్లి తిరుపతి రెడ్డి, రాచకొండ చందు,అక్కినపెల్లి నరేష్, మొగిలి వెంకటేష్, పాల్గొన్నారు.

## అసంపూర్తిగా వున్న కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయాలి




### ప్రజావాణి ద్వారా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ

కొడిమ్యాల, సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం): రిపోర్టర్ కొండూరి సురేష్

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పోతారం,సూరంపేట పంప్ హౌస్ పరిధిలో అసంపూర్తిగా వున్నా కాలువల నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేసి రైతుల సమస్యలను పరిష్కరించవలసిందిగా సోమవారం కలెక్టర్ కు ప్రజావాణి ద్వారా వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ...గత ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యే గెలిచిన 6 నెలల లోపే కాలువల పనులు పూర్తిచేస్తా,రైతుల కష్టాలను తొలగిస్తా అని హామీ ఇచ్చినప్పటికీ,ఇప్పటి వరకు పనులు ఏవీ జరగకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదన కలిగిస్తోందని,"ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్నట్లుగా కాలువలు అసంపూర్తిగా వదిలేయబడటంతో పంటలకు నీటి సరఫరా లోపించి రైతులు దిక్కు తోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని,రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటున్న ఈ సమయంలో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి కాలువల పనులు పూర్తి చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల ఐక్య రైతు వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహా రెడ్డి, రేకులపెల్లి తిరుపతి రెడ్డి, రాచకొండ చందు,అక్కినపెల్లి నరేష్, మొగిలి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆత్మగౌరవ సభ



జగిత్యాల,సెప్టెంబర్ 1 (మెట్రో ఉదయం):

సి పి ఎస్ పేన్షన్ రద్దు ఓ పి ఎస్ అమలు కొరకై రాష్ట్ర ఉద్యోగుల ఆత్మగౌరావ సభ కు తరలివచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయులు సంఘులు రాష్ట్ర ఉద్యోగ సంఘాల అధ్యక్షులు లచ్చిరెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యోగ ఆత్మ గౌరవ సభ కొత్త పెన్షన్ రద్దు పాత పెన్షన్ పునరుద్ధరణ కొరకు రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసి పిలుపుమేరకు ఆత్మగౌరవ సభలో పాల్గొన్న జగిత్యాల జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ సభ్యులు జిల్లా నుండి తరలివెళ్లిన జిల్లా టి జి ఆర్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోషియేట్ అధ్యక్షులు దుస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, సభ్యులు రాజారాం, పెన్షర్ కట్ట గంగాధర్ తదితరులు ఫాల్గొన్నారు

## అట్టహాసంగా రేవూరి జన్మదిన వేడుకలు!



ఆత్మకూరు,మెట్రోఉదయం, హన్మకొండ జిల్లా

ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూర్ మండల కేంద్రంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచారు. మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ కేక్ కట్ చేసి స్వీట్లను పండ్లను వృద్ధులకు పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే రేవూరి సారధ్యంలో పరకాల నియోజకవర్గం అన్ని నియోజకవర్గాల కన్నా ఆదర్శంగా నిలుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు రేవూరి ప్రకాష్ రెడ్డి కి ఆయురారోగ్యంతో, సుఖ సంతోషాలు కలిగి నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు,
ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, ఫ్యాక్స్ డైరెక్టర్ రేవూరి జైపాల్ రెడ్డి, వెల్ద వెంకటేశ్వర్లు బయ్య రాజు ( నెంబర్) ఎండి బాబు మియా ( చిరు) మిర్యాల కుమార్, ఎనక తాళ్ల రవీందర్ అంబటి రాజస్వామి మాజీ సర్పంచులు బూర రాజేందర్ నాగేల్లి సామెల్ బరుపట్ల కిరీటి అయోధ్య గుండెబోయిన శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా!




మాజీ ఎమ్మెల్యే చల్లా

ఆత్మకూరు,మెట్రోఉదయం హన్మకొండజిల్లా

ఆత్మకూరు:ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆత్మకూరు మండలంలోని గూడెపాడు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పరికి రాజయ్య,ఎంబటి వీరక్క, మేక బుచ్చమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనంతరం మృతుల కుటుంబాలను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల మృతికి గల కారణాలను మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న భీరం కొమురారెడ్డి ని పరామర్శించి వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మాజీ సర్పంచులు సావురే కమల రాజేశ్వరరావు,జనగాం సాంబయ్య, మాజీ ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ గౌడ్



ఆత్మకూరు,మెట్రోఉదయం,హన్మకొండజిల్లా

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా సోమవారం ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్
హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ప్రకాష్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# ఉదయం కవితోదయం

# సాహితీ కవనం

## చందమామ నవ్వు



చందమామ నవ్వు సంబరాల నవ్వు
అంబరాన అందంగా విరబూసిన అందమైన పువ్వు
చరిత్రలో ఎందరో కవులు వ్రాశారు కవిత్వాలు
పెంచుకున్నారు చందమామతో ఎన్నో అనుబంధాలు
చంటి పాపలకు బువ్వ పెడుతూ అమ్మ చెప్పే చందమామ కథలు
రోజంతా అలసిన మనసులకు ఆరు బయట పడుకుని ఆకాశం వంక చూస్తే
చంద్రుడు కనపడగానే మనసంతా ఎంతో హాయి
మనసులోని అలసట తీరిపోయి
చల్లని వెన్నెల వన్నెల విరులు
చుట్టూ చంద్రుని కవ్విస్తూ తారలు
నీలం రంగు చీర కట్టుకున్న అనంతమైన ఆకాశం
చంద్రుడిని,చుక్కల్ని తనపై పరుచుకున్న అంబరం
చందమామ కనబడగానే ప్రకృతి అందం వర్ణనాతీతం
చంద్రుడు లేని రాత్రులు దిగులు దిగులు
మనసంతా ఏదో గుబులు గుబులు
ఒళ్లంతా ఏవో ఏవో సెగలు
తిమిరంతో అంతా భయం భయం
చంద్రుడు రాగానే వెన్నెల ప్రభావంతో చీకట్లన్నీ మాయం
చంద్రుడు ఉంటేనే కలువలకు ఆనందం
ప్రతి ఒక్కరికి చందమామతో చేయాలని ఉంటుంది సావాసం
ప్రకృతి అందాలన్నీ జాబిలి వెన్నెల్లో దిగ్విణీకృతం



పేరు:- డాక్టర్ రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్

## పరమపద సోపానమే జీవితం

తల్లిదండ్రుల ప్రేమతో అపూరూపంగా పెరిగే సమయాన
అందని లోకానికి తరలిన తల్లి గురించి పడిన ఆవేదన

తండ్రి ఇచ్చిన ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరిగి
అందని ఎత్తుకు చేరే వేళ
కన్ను మూసిన కన్న తండ్రి

ధర్మపత్ని తో సుఖంగా ఉంటున్నానని
పిల్లలు ప్రయోజకులైనారని
ఆనందించే సమయాన
భార్య మంచానికే పరిమితమైనప్పుడు
పిల్లలు ఉన్నత చదువులు చదివి
విదేశాల్లో స్థిరబడ్డారని మీకేం
అదృష్టవంతులు అని సమాజమన్నప్పుడు
పరమపద సోపానం లాంటిదే జీవితమని
అనుకున్నాను.......!!




ఆచార్య
అయ్యలసోమయాజుల
ప్రసాద్

## "భావి ఆవిష్కరణలు"

(ఇష్టపదులు)
గత కాలము నందున గణ్య శాస్త్రవేత్తలు
విహంగములను జూచి వినువీధి పయనంబుఁ
భావనంబు జేసిరి భావి లోని ప్రగతిని,
అంతరిక్షము నందు అలవోకగా వెళ్ళు
అద్భుత సాధనములఁ ఆవిష్కరించిరిగ,
గగన యానంబును సుగమంబు జేసిరిగ,
పక్షుల తోడ జేయు వస్తు ప్రసారంబును
సులువు జేసిరి గదా తెలివి తోడ 'కృష్ణా'!!

వచ్చు కాలము నందు వచ్చు పరికరములఁ
ముందుగా యూహించి యందరికి
సాయంబు
జేసెడి నాయకులకు
చిత్ర మనెడి రీతిన,
భవిష్య కాల పెనుపుఁ భవ్య రచయిత లెల్ల
భావనంబును జేసి ప్రతిలిఖించిరి గదా,
వారి రచన లెల్లయు
బాసట నిచ్చి గదా
శాస్త్రజ్ఞులు జేసిరి సవ్య
యనుయోగములఁ,
రవి గాంచని చోటును కవి గాంచును
"కృష్ణా"!!



డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని సానుకూలంగా ప్రారంభించాయి. గత వారం వరుస నష్టాలతో 80 వేల దిగువకు పడిపోయిన సెన్సెక్స్ ఈ రోజు మళ్లీ కోలుకుంది. కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ మళ్లీ 80 వేల మార్క్‌ను దాటింది. చైనాతో భారత్ స్నేహం చిగురిస్తుందనే అంచనాలతో సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో ఉన్నాయి. గత శుక్రవారం ముగింపు (79, 809)తో పోల్చుకుంటే సోమవారంవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పైకి ఎగబాకింది. పలు రంగాలు లాభాల్లో సాగుతున్నాయి. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 391 పాయింట్ల లాభంతో 80, 201 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 124 పాయింట్ల లాభంతో 24, 551 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బీఎస్ఈ లిమిటెడ్, హిందుస్థాన్ జింక్, సీజీ పవర్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, కేన్స్ టెక్నాలజీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. మారుతీ సుజుకీ, ఎస్బీఐ కార్డ్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ లాంబార్డ్, రిలయన్స్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి.


## రవీంద్రభారతిలో కవితాగానం...

"గిడుగు రామమూర్తి ఫౌండేషన్".... ఆధ్వర్యంలో పోలయ్య కవికి సన్మానం...

హైదరాబాద్ రవీంద్ర భారతిలో ...నిన్న గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని...
"మౌనంగా రోదిస్తున్న నా మాతృభాష" అను శీర్షికతో...

"ఆంగ్ల భాష మీద
అభిమానం ఉండవచ్చు కానీ
మాతృభాష మీద మమకారం
ఆప్యాయత లేకపోతే ఎలా..?

తెల్లని తల్లికి నల్లని తండ్రికి పుట్టి...
తల్లి తండ్రి ఆలన పాలనకు దూరమై
తాగేందుకు తల్లిపాలు పోతపాలు లేక
దిక్కుతోచక దుఃఖిస్తు బక్కచిక్కిన బిడ్డలా
రెక్కలున్నా ఎగరలేని పక్షిలా%ా
%తెగిన గాలిపటంలా...
ఆకాశంలో తారల మధ్య
మసకబారిన తోకచుక్కలా...
వికసించని పూల మొగ్గలా...



వాడిపోయే కలువపువ్వులా...
మౌనంగా రోదిస్తోంది...నా మాతృభాష..!

అందుకే
ఓ మేధావులారా...
ఓ సాహితీ మూర్తులారా...
ఓ సరస్వతీ పుత్రులారా...
గిడుగు రామమూర్తి జయంతి
సందర్భంగా మీకిదే నా అక్షర సందేశం...
ఆంగ్లభాషా అంధకారాన్ని తొలిగించండి...
మరణించే మాతృభాషకు ఊపిరిలూదండి
ఆరని ఒలింపిక్ జ్యోతిగా వెలిగించండి...
మన తెలుగుతల్లి ఋణాన్ని తీర్చుకోండి"..

అంటూ సందేశాత్మక కవితను గానంచేసి సభను అలరించినందుకు...సభాధ్యక్షులు కళారత్న డాక్టర్ బిక్కీకృష్ణ...సంస్థ వ్యవస్థాపకులు కాంతికృష్ణ..శంకరం వేదిక వ్యవస్థాపకులు యలవర్తి అనురాధలు... ప్రముఖ కవి పోలయ్య కూకట్లపల్లిని ఘనంగా సన్మానించారు.

ఈ సభకు ముఖ్య, విశిష్ట, ఆత్మీయ, అతిథులుగా టి.డి జనార్ధన్ తెలుగుదేశం పోలిట్ బ్యూరో మెంబర్...ఎక్స్ ఎమ్మెల్సీ... మైన్స్ డైరెక్టర్ మరియు మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ వి. డి రాజగోపాల్...విమల సాహితీ వ్యవస్థాపకులు డా.జల్దీ విద్యాధర్ హాజరై గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకోసం చేసిన పోరాటాలను, కృషిని కొనియాడారు.

ఇంకా యాంకర్ పద్మశ్రీ లత
కవి సమ్మేళనం సమన్వయ కర్త
డా.రాధా కుసుమ పాల్గొన్నారు.
తదనంతరం వివిధ రంగాలలో
విశేషమైన కృషిచేసిన కళాకారులను
కవితాగానం చేసిన కవులందరినీ
ఘనంగా సన్మానించారు

## మరణం శరీరసహజఅంతర్గత ప్రక్రియ డా.మెహతా, వైద్యులు

ప్రతి దేవాలయంలో మనం చూసే శ్లోకం!
సత్యం వద! ధర్మం చర!
జాతస్య మరణం ధ్రువం!


సునాయాస ప్రసవం! అనాయాసేన మరణం!
వినా దైన్యేన జీవనం!

ధైర్యంగా బ్రతకాలి! ఆనందంగా మరణించాలి! అది జీవిత సత్యం కావాలి!
ఇది పెద్దల మాట!

శరీరం సహకరించడం ఆపేసినప్పుడు, కోలుకునే అవకాశం లేనప్పుడు, నాపై చికిత్సలు, ప్రయోగాలు చేయవద్దు!వెంటిలేటర్లు, ట్యూబులు, ఆసుపత్రులు అనవసరమైన హడావిడి వద్దు!నా చివరి క్షణాలు ప్రశాంతంగా గడవాలి! అక్కడ చికిత్సల కోసం చేసే మొండి పట్టుదల కన్నా వివేకానికి ప్రాధాన్యత ఉండాలి!

డా.లోపామెహతా,78 ఏళ్లు ముంబాయి సుప్రసిద్ధ మెడికల్ కాలేజ్ అనాటమి ప్రొఫెసర్ లివింగ్ విల్ పత్రం సారాంశం! అందులో ఆమె మరణం అనేది సహజమైన,నిశ్చిత మైన, మరియు జీవశాస్త్ర ప్రక్రియ అని స్పష్టం చేశారు!

ఆమె ప్రకారం, ఆధునిక వైద్యశాస్త్రం మరణాన్ని ఒక స్వతంత్ర భావనగా ఎప్పుడూ చూడక వైద్యశాస్త్రం ఎప్పుడూ మరణం ఏదో ఒక వ్యాధి వల్లే వస్తుందని, ఆ వ్యాధికి చికిత్స చేస్తే మరణాన్ని ఆపవచ్చని భావిస్తోంది! కానీ, శరీర విజ్ఞానం అంతకు మించి చాలా లోతైనది!శరీరం నిరంతరం పనిచేసే యంత్రం కాదు. అది ఒక పరిమిత వ్యవస్థ, దీనికి ఒక నిర్దిష్టమైన ప్రాణశక్తిఉంటుంది. ఈశక్తి సూక్ష్మ శరీరం నుంచి వస్తుంది!
ఈ సూక్ష్మ శరీరం అనేది ప్రతి ఒక్కరూ అనుభవించేదే, కానీ కనిపించనిది. మనసు, బుద్ధి, జ్ఞాపకాలు మరియు చైతన్యం, ఇవన్నీ కలిపి ఏర్పడిన ఒక వ్యవస్థ! ఈ శక్తి అపరిమితం కాదు. ప్రతి శరీరంలో దీనికి ఒక నిర్దిష్ట పరిమాణం ఉంటుంది. ఒక యంత్రంలో అమర్చిన ఫిక్స్ బ్యాటరీ లాగా దాన్ని పెంచలేము, తగ్గించలేము! శరీరంలోని ఈ శక్తి అయిపోయినప్పుడు, సూక్ష్మ శరీరం దేహం నుంచి వేరయిన క్షణమే దేహం కదలకుండా అవుతుంది. మనం అంటాం దీనినే, "ప్రాణం పోయింది" మరణం అని. ఈ ప్రక్రియ వ్యాధితో సంబంధం,ఏ తప్పు తో నూ సంబంధం ఉన్నది కాదు. ఇది శరీర అంతర్గత లయ! బంధువులు చెబుతూ ఉంటారు "ఇంకా ఆశ ఉంది", కానీ రోగి శరీరం ఎప్పుడో చెప్పేసి ఉంటుంది లి"ఇక చాలు" అని మరణా న్ని మనం ప్రశాంతమైన, నిర్ణీతమైన మరియు శరీర అంతర్గత గతి నుంచి వచ్చిన ప్రక్రియగా చూడటం నేర్చుకుం టే, బహుశా మరణం భయం తగ్గుతుంది!
అనాయాసేన మరణ%శీ%! వినా దైన్యేన జీవనం!"
అనే భావన అందరి కోరికే! అది అది అందరికీ సాధ్యమేనా వీలవుతుందా!
మానవ జీవితంలో జననం మొదటి స్థితి! మరణం చివరి స్థితి! దానిని అందరూ అంగీకరించవలసిందే!
అప్పుడే బ్రతికి ఉన్నంతకాలం
ప్రశాంతం! ఆనందం!



డాక్టర్ ప్రాత రాజశేఖర్, ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు, చోడవరం.

## ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 53%

దేశీయ స్టాక్ మార్కెట్లో ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ షేర్లు హాట్ టాపిక్‌గా మారాయి. ఎందుకంటే ఇవి ఒక్క నెలలోనే 53% ర్యాలీ చేశాయి. అవును, మీరు చదివింది నిజమే. సోమవారం ట్రేడింగ్‌లో ఈ షేరు 15.42% జంప్ చేసి రూ.62.97 గరిష్ఠ స్థాయికి చేరుకుంది. గత ఏడాదితో పోలిస్తే ఇంకా 45.98% తక్కువగానే ఉంది. కానీ ఇటీవల ఈ స్టాక్ ఎందుకు పెరిగిందనే విషయాలను ఇప్పుడు చూద్దాం.

### షేర్ మార్కెట్‌లో హై వోల్టేజ్

ఓలా ఎలక్ట్రిక్ షేర్లు ఈ మధ్య బాగా వోలటైల్‌గా ఉన్నాయి. అందుకే %దీూజు, చీూజు% ఈ షేర్‌ను షార్ట్-టర్మ్ అడిషనల్ సర్వేలెన్స్ మెజర్ (ASM) ఫ్రేమ్‌వర్క్ కింద ఉంచాయి. దీనివల్ల ఇన్వెస్టర్లకు ఒక హెచ్చరిక లాంటిది జారీ అయింది. ఎందుకంటే ధరల్లో హెచ్చు తగ్గులు ఎక్కువగా ఉన్నాయి. కానీ ఈ హై వోల్టేజ్ డ్రామా వెనక ఓలా ఎలక్ట్రిక్ చేస్తున్న కొన్ని అద్భుతమైన పనులే కారణమని నిపుణులు చెబుతున్నారు.

### ఓలా ఎలక్ట్రిక్‌లో ఏంటి స్పెషల్

ఓలా ఎలక్ట్రిక్, ఇటీవల తమ Gen3 స్కూటర్ పోర్ట్ ఫోలియో కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (PLI) స్కీమ్ కింద అర్హత సర్టిఫికేషన్ పొందింది. అంటే, ప్రభుత్వం నుంచి కొన్ని బెనిఫిట్స్ వస్తాయన్నమాట. అంతేకాదు, తమిళనాడులోని గిగాఫ్యాక్టరీలో జరిగిన సంకల్ప్ ఈవెంట్‌లో ఓలా తమ మొదటి స్వదేశీ 4680 భారత్ సెల్ బ్యాటరీని ఆవిష్కరించింది. దీంతోపాటు రేర్ ఎర్త్ మెటల్-ఫ్రీ మోటార్‌ను కూడా పరిచయం చేసింది. ఈ రెండూ ఓలాకు గేమ్ ఛేంజర్‌గా ఉండబోతున్నాయి.

## ఈ విటమిన్లు లేకుంటే మనసు అల్లకల్లోలమే! నెగెటివ్ థాట్స్‌కు ఇదే కారణం ?

కొన్నిసార్లు ఎటువంటి నిర్దిష్ట కారణం లేకుండా కోపం, భయం, ఆందోళనలాంటివి మనసులో హఠాత్తుగా చెలరేగుతాయి. వేరే విషయంపైకి ఆలోచనలను మళ్లించాలని ప్రయత్నించినా సాధ్యం కాదు. క్రమంగా రోజురోజుకూ సమస్య తీవ్రమవుతుంది. నిత్యం డిప్రెషన్ ఫీలవుతుంటారు. నెగటివ్ థాట్స్ కుదురుగా ఉండనివ్వవు. ఒత్తిడి నుంచి బయటపడే మార్గం కనిపించక సతమతమవుతుంటారు. ఇలాంటి పరిస్థితే మీకూ ఎదురైతే అందుకు ఇదే కారణం కావచ్చు. ఎందుకంటే, శరీరంలో ఈ కింది 5 విటమిన్లు లోపిస్తే మనస్సు ప్రతికూల ఆలోచనలు చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

### ఏ విటమిన్ లోపం వల్ల చెడు ఆలోచనలు వస్తాయి?

ప్రతికూల ఆలోచనలు, ఆందోళన, నిరాశ, మానసిక ఒత్తిడికి.. శరీరంలోని అనేక పోషకాల లోపానికి సంబంధం ఉంది. ముఖ్యంగా ఒక వ్యక్తిలో విటమిన్ డి, విటమిన్ బి12, విటమిన్ బి9 (ఫోలేట్), విటమిన్ బి6, విటమిన్ బి1 (థియామిన్) లోపం ఉన్నప్పుడు చెడు ఆలోచనలు రావడం మొదలవతుంది. ఈ ఐదు విటమిన్లు మెదడు పనితీరు, న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తి (సెరోటోనిన్, డోపమైన్ వంటివి)కి, మొత్తం మానసిక ఆరోగ్యానికి ముఖ్యమైనవి.

### విటమిన్ బి12

విటమిన్ బి12 శరీరంలోని అనేక ముఖ్యమైన విధులను నిర్వర్తించడంలో సహాయపడుతుంది. శరీరంలో ఎర్ర రక్త కణాలు, %ణచీూ% ఉత్పత్తి చేయడమే కాకుండా చర్మం, ఎముకలు, గోళ్లను బలంగా ఉంచుతుంది. మన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి విటమిన్ బి12 చాలా అవసరం. ఇది లోపిస్తే నిరాశ, ఆందోళన, జ్ఞాపకశక్తి బలహీనపడటం వంటి సమస్యలు మనల్ని చుట్టుముట్టవచ్చు. దీని కారణంగా మనసులోకి చెడు ఆలోచనలు రేకెత్తవచ్చు. విటమిన్ బి12 తక్కువైన వారిలో అలసట, బలహీనత, బద్ధకం, మానసిక స్థితిలో మార్పులు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, చేతులు, కాళ్ళలో జలదరింపు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. విటమిన్ బి12 లోపాన్ని అధిగమించడానికి ఆహారంలో మాంసం, చేపలు (ముఖ్యంగా సాల్మన్, ట్యూనా), గుడ్లు, పాల ఉత్పత్తులు (పాలు, పెరుగు, జున్ను) చేర్చుకోవాలి.

### విటమిన్ డి లోపం

'సన్‌షైన్ విటమిన్' అని కూడా పిలుచుకునే విటమిన్ డి మెదడులోని సెరోటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ న్యూరోట్రాన్స్మిటర్లు ఆనందం, మానసిక సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. శరీరంలో ఈ విటమిన్ లేకపోతే నిరాశ, భావోద్వేగ రుగ్మతలు, ఆందోళన, ప్రతికూల ఆలోచనలు తలెత్తుతాయి. పరిశోధనల ప్రకారం, విటమిన్ డి లోపం మెదడులోని హిప్పోకాంపస్, ప్రిఫ్రంటల్ కార్టెక్స్ వంటి ప్రాంతాలను ప్రభావితం చేస్తుంది. ఇవి భావోద్వేగాలు, నిర్ణయం తీసుకోవడంతో సంబంధం కలిగి ఉంటాయి. నిరంతర విచారం, నిరాశ, ప్రతికూల ఆలోచన, అలసట, బద్ధకం, శక్తి లేకపోవడం, నిద్రలేమి, ఏకాగ్రత లేకపోవడం, మానసిక స్థితిలో మార్పులు ఉండటం ఈ విటమిన్ తగ్గితే కనిపించే లక్షణాలు.

చిత్రోదయం

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్



జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి.



సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


## ఘాటిలో అనుష్కది ఘాటైన పాత్ర

**చిత్ర ప్రమోషన్‌లో దర్శకుడు క్రిష్**



అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటి'లో చాలా ఘాటుగా ఉంటుందని దర్శకుడు క్రిష్ అన్నారు. 'కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లు- ఉంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్య రావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట్లాడుతూ.. 'తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి ఓ మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకు అవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత డా.చింతకింద శ్రీనివాసరావు. ఆ తర్వాత దీంట్లో శీలావతి లాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దామని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం అన్నారు. సినిమా కూడా అంతే సందేశాత్మకంగా ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తానని నటుడు జగపతిబాబు అన్నారు.

## కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు: నాగ్ అశ్విన్



'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది.తాజగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. 'కల్కి 2898 ఆఉ'లో ప్రభాస్, దీపికా పదుకోనతో పాటు- బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ లు కీలక పాత్రల్లో కనిపించారు.

క్రీడోదయం

# 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన బాక్సింగ్ మ్యాచ్

### 110 రౌండ్ల పాటు కొనసాగిన అతిపెద్ద ఫైట్



క్రీడా ప్రపంచంలోనే ఎప్పటికీ చెరిగిపోని రికార్డులు కొన్ని ఉంటాయి. అందులో 1893లో న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన బాక్సింగ్ మ్యాచ్ మొదటిస్థానంలో ఉంటుంది. న్యూ ఆర్లియన్స్ వేదికగా జరిగిన ఆ పోరు బాక్సింగ్ హిస్టరీలో అతిపెద్ద మ్యాచ్?గా నిలిచిపోయింది. బాక్సింగ్ రింగ్?లో రెండు లేదా కష్టం మీద మూడు గంటలు బాక్సర్లు ఫైట్ చేస్తారు. కానీ న్యూ ఆర్లియన్స్ మ్యాచ్? మాత్రం ఏకధాటిగా 110 రౌండ్ల పాటు సాగింది. దాదాపు 7 గంటల 19 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌ను ప్రేక్షకులు చాలా ఉత్కంఠతో అలానే చూడసాగారు. ఈ మ్యాచ్?లో బాక్సింగ్? రింగ్‌లో తలపడ్డది అమెరికాకు చెందిన ఆండీ బోవెన్, చికాగోకు చెందిన జాక్ బర్క్. బోవెన్ అప్పట్లో వరల్డ్ లైట్‌వెయిట్ ఛాంపియన్. అతని శరీర నిర్మాణం చిన్నదే అయినా, తెగింపు, స్టామినా అతని పెద్ద ఆయుధాలు. మరోవైపు బర్క్ ఫాస్ట్ మువ్‌మెంట్స్‌తో ప్రత్యర్థులను అటకెక్కించే స్టైల్ కలిగిన బాక్సర్. మొదట బోవెన్‌కు వేరొక బాక్సర్‌తో పోటీ ఖరారైంది. కానీ ఆ బాక్సర్ తప్పుకోవడంతో బర్క్ రింగ్‌లోకి దిగాడు.ఈ గేమ్?లో వీరిద్దరు ప్రత్యర్థులుగా మారారు.1893 ఏప్రిల్ 6న న్యూ ఆర్లియన్స్‌లో ఈ మ్యాచ్ జరిగింది. ప్రారంభంలో ఇరువురూ దూకుడుగా పోరాడారు. కానీ ఒక్కో రౌండ్ గడుస్తుండగా అలసట మొదలైంది. అయినప్పటికీ ఆ జోష్?లో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆపలేదు. ఒకొకటిగా రౌండ్స్? పెంచుకుంటూ చివరికి 110 రౌండ్ల వరకు పోరు హెూరాహెూరీగా సాగింది. అంత సేపు పోరాడిన తర్వాత ఇద్దరికీ నిలబడే శక్తి లేకపోవడంతో, కుర్చీలో కూర్చున్నారు. అదే స్థితిలో మ్యాచ్ ముగిసింది. మొదట నో-కాంటెస్ట్‌గా ప్రకటించగా, తర్వాత ఈ గేమ్ డ్రా గా రికార్డు అయ్యింది. ఈ పోరులో బర్క్ రెండు చేతుల్లో ఎముకలన్నీ విరిగిపోయేంతగా ఆడి గాయపడ్డాడు. ఆరు వారాలపాటు పూర్తిగా బెడ్? రెస్ట్? తీసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఆ తరువాత కూడా తన బాక్సింగ్ కెరీర్?ను కొనసాగించాడు. మరోవైపు బోవెన్ మాత్రం తన కెరీర్‌ను కొనసాగించిన నాలుగేళ్లకే కొన్ని కారణాల వల్ల ప్రాణాలు కోల్పోయాడు. 1897లో జార్జ్ లావిగ్నేతో పోటీలో ఒక దెబ్బకు పడిపోయిన బోవెన్ మళ్లీ లేచి నిలబడలేక పోయాడు.జాక్ బర్క్ 1869 జనవరి 1లో చికాగోలో జన్మించాడు. మొత్తం 12 పోటీల్లో 5 విజయాలు సాధించాడు. 1913లో 44 ఏళ్ల వయసులో కన్నుమూశాడు. ఆండీ బోవెన్ - 1867 మే 3న జన్మించిన బోవెన్, 1887లో బాక్సింగ్ రంగంలోకి వచ్చాడు. తొలి 14 పోటీల్లో ఓటమి చూడలేదు. 1890లో వరల్డ్ టైటిల్ గెలుచుకున్నాడు. కానీ 1897లో జరిగిన పోటీలో ప్రాణాలు కోల్పోయాడు.ఇప్పటి బాక్సింగ్‌లో 12 రౌండ్లు అంటేనే చాలా కష్టంగా అనిపిస్తుంది. కానీ ఆ కాలంలో 110 రౌండ్ల వరకు పోరాడటం నిజంగా అద్భుతం. ఈ మ్యాచ్ ఇప్పటికీ బాక్సింగ్ చరిత్రలో లాంగెస్ట్ బాక్సింగ్ రికార్డ్?గా రికార్డు బుక్‌లో నిలిచిపోయింది.

Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.